సంపుటం 11 సంచిక 271

స్థాపితము 1925 రజిష్టరు H నం 45

గోలకొండపత్రిక

హైద్రాబాద్ 29-8-1958 శుక్రవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం ఏ.

4 పేజీలు
7 నయాపైసలు

100902

'రద్దీ కాగితం'గా విజయవాడ మున్సిపాల్టీ ఫైళ్ల అమ్మకం!

విజయవాడ, ఆగస్టు 28: విజయవాడ మున్సిపాల్టీకి సంబంధించిన ఫైళ్ళు అనేకం రద్దీ కాగితాలక్రింద ఒక దుకాణంలో కనిపించాయి. ఆ దుకాణంలోని ఐదు బస్తాలనిండా ఉన్న "రద్దీ కాగితం" విజయవాడ మున్సిపాల్టీ ఫైళ్ళుమాత్రమే. ఈ "రద్దీ కాగిత"మంతా ఒక బండెడు వరకూ ఉంది.

మున్సిపల్ కమిషనర్ శ్రీ. వెంకటేశ్వరరావు ఆ రద్దీ కాగితాల దుకాణానికి వెళ్ళి పరిశీలించగా యీ విషయం బయటపడింది. దీనిపై విచారణకు ఉత్తర్వు చేయబడింది.

నల్లకుంటయందు మిర్జా యిఘర్ విలాసం నెం. 529 నుండి 549/6-1 గల పెద్ద కాంపౌండుతో ఉన్న ఒక బంగళా నల్ల, లైటు గలదు. ఈ బంగళా అమ్మకమునకు వచ్చు పైకమునుండి అడ్వాన్స్ దివానిలో చెల్లించ వలసిన డిక్రీ పైకమును చెల్లించి తదుపరి స్వాధీన పరుచబడును.

వేలం 31-8-58 తేదీ సా॥ 10-00 గంటలకు.

న్యూ గ్రేట్ ఆంధ్ర ఆక్షనీర్స్
చెంచల్‌గూడ, హైద్రాబాద్.

క్విమోయ్‌దీవి నిర్విముక్తపరచడం తథ్యమని కమ్యూనిస్టుప్రకటన

సేల్స్‌టాక్స్ అధికారుల అమర్యాదాకర ప్రవర్తన పట్ల తీవ్రనిరసన

ఎక్సయిజుపన్నుతో అమ్మకంపన్నును లీనీకరించాలంటూ వ్యాపారస్తుల సూచన

హర్తాళ్ పిదప బహిరంగ సభలో తీర్మానం

హైద్రాబాదు, ఆగస్టు 28

జంట నగరాల్లోని 67 వ్యాపార సంఘాలకు చెందిన ప్రతినిధులు, నేడు హర్తాళ్‌లో పాల్గొన్న వ్యాపారస్తులు నేటి సాయింత్రం ప్రకాశగిర్జీ కోఠీలో సమావేశమై ప్రభుత్వ పన్నుల విధానంవల్ల వ్యాపారస్తులకు ఏర్పడుతున్న ఇబ్బందులను సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అవసరమైన- అనువైన చర్యలన్నీ తీసుకోడానికి ఆక్ట్రాయి, వృత్తి పన్ను నిరసన కమిటీకి అధికారమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ సమావేశానికి నిరవధ కమిటీ అధ్యక్షుడు శ్రీ టొకార్షీ భాయ్ కపాడియా అధ్యక్షత వహించారు. జంట నగరాల్లో నివిధవ్యాపారవిభాగాలకు సంబంధించిన 6 వేలమంది వర్తకులు, వ్యాపారస్తులు యీ సమావేశానికి హాజరయ్యారు. వాన కురుస్తున్నప్పటికీ వీరంతా గొడుగులు వేసుకొని నిలబడి తీర్మానాలు కానింపబడిన అనంతరం వెళ్ళిపోయారు.

(జంటనగరాల్లో నేడు జరిగిన హర్తాళ్ సుగురించినవార్త 2వ పేజీలో-)

దేశప్రగతికి ప్రభుత్వం పన్నుల ద్వారా ఆదాయాన్ని రాబట్టవలసిన అవశ్యకతను గుర్తిస్తూ వ్యాపారానికి దెబ్బతగిలేట్లు లేదా వ్యాపార పరిశ్రమ భంగపరిచేట్లు ఉండగల పన్నులపట్ల తాము విరుద్ధాభిప్రాయం కలిగి ఉండడం సహేతుకమేనని తీర్మానంలో పేర్కొనబడింది.

ఆక్ట్రాయి, వృత్తిపన్ను, అమ్మకం పన్ను వ్యవహారాల్లో తమ కష్టనష్టాల్ని తెలుపుకోడానికి ఇంటర్వ్యూలు అడిగితే నిర్లక్ష్యంచేసిన ప్రభుత్వ పద్ధతి మరో తీర్మానంలో విమర్శించబడింది.

ఆక్ట్రాయిపన్ను విధింపునకు మునుపు చెందని మరికొన్ని వస్తువుల్నికూడా మునిసిపల్ కార్పొరేషన్‌వారు పన్నుకు గురిచేస్తూ కొత్త షెడ్యూలుతయారు చేశారు. ఈ షెడ్యూలు అమలుపరచబడరాదు. అంతేకాక ఆక్ట్రాయిపన్ను రేట్లను గురించి కార్పొరేషన్‌కు వ్యాపార ప్రతినిధులకు జరిగిన ఒప్పందము ప్రకారం తయారైన షెడ్యూలునే తక్షణం అమలుపరచాలి అని నేడు వ్యాపారస్తులు కోరారు. తమ డిమాండ్లు తీర్చబడడానికై రాష్ట్రంలోని వ్యాపారస్తులంతా పూర్తిగా సమైక్యతతో వ్యవహరించాలని కపాడియా ఉద్బోధించారు.

దబ్బు ఖుదరా ఇవ్వడంలో ప్రస్తుత పద్ధతి చాల యిబ్బందికరంగాఉన్నందున బొంబాయి పద్ధతి అమలుపరచబడాలని అభ్యర్థించబడింది.

ఇక వృత్తిపన్ను ఒక భారముగా తయారైనదనీ, 1954 లో అంగీకరింపబడిన విధంగా వ్యాపారస్తుడు తాను కట్టే అద్దె ఆధారంగా వృత్తి పన్నుకు 100 కు మించకుండా వసూలు చేయబడాలని మరో తీర్మానం కానించబడింది. రు. 25 అద్దె అంతకుతక్కువ అద్దెకట్టే వ్యాపారస్తులపై వృత్తిపన్ను ఉండరాదని కోరారు.

పంచదార, పొగాకు మున్నగువస్తువులపై కేంద్ర ఎక్సయిజుశాఖవారు ఒకేసారి పన్ను విధిస్తున్న మాదిరిగా అమ్మకంపన్ను కూడా ఒక్కసారే విధింపబడాలని వీరు అభ్యర్థించారు. సేల్స్ టాక్స్ శాఖ ఉద్యోగులు చాల అమర్యాదాకరంగా వ్యాపారస్తులతో ప్రవర్తిస్తున్నారని ఇష్టం వచ్చినప్పుడు వచ్చి వారికి చిత్తం వచ్చినట్లు మాట్లాడి, గల్లా పెట్టెలు, కాష్ పుస్తకాలు చేతికి వచ్చినట్లు "తనిఖీ"చేసి, అందిన పుస్తకాలను పరిశీలనకని తీసుకుపోయి నానారకాల యీ ఉద్యోగులు వ్యాపారస్తుల్ని ఇబ్బంది పెడుతూ లేనిపోని అధికారాల్ని చలాయిస్తున్నారనీ యీ తీరు ప్రవర్తనను నిరోధించాలనీ ఒక ఒక తీర్మానంలో తీవ్రంగా పేర్కొన బడింది.

మహ్మద్ హరూన్, శ్రీ అనంత బుచ్చన్న, శ్రీ సత్యనారాయణ అగర్వాల్ మరికొందరుకూడా ప్రసంగించారు.

సేల్స్ టాక్స్ అధికారుల ప్రవర్తన సహింపరానిదిగా తయారవుతున్నదనీ మంత్రులకు ఎన్ని సార్లు విన్నవించుకొన్నా ఏమీ చర్యలు గైకొనబడడం లేదనీ సేల్స్‌టాక్సును ఎక్సయిజు పన్నుతో లీనీకరించడంద్వారా కేంద్రం జోక్యం కల్పించుకొని పరిష్కరించి కాపువరచాలనీకోరుతూ ప్రధాని నెహ్రూకుకూడా ఒక తంతి పంపబడింది. (ఎ.ఎన్.ఎస్.)

విజయవాడలో కూడా హర్తాళ్

విజయవాడ, ఆగస్టు 28

హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాల వ్యాపారస్తులు నేడు జరిపిన హర్తాళ్ పట్ల సానుభూతి సూచకంగా విజయవాడలోకూడా హర్తాళ్ జరుపబడింది.

పరిపూర్ణ హర్తాళ్ జరిపిన వ్యాపారులు

శ్రీ మహదేవ్‌సింగ్ ప్రశంస

హైద్రాబాద్, ఆగస్టు 28

రాష్ట్ర మజ్దూర్ సంఘ అధ్యక్షుడు శ్రీ బి. ఎస్. మహదేవ్‌సింగ్ నేడొక ప్రకటనలో పరిపూర్ణ "హర్తాళ్" జరిపిన హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాల వ్యాపారుల్ని అభినందించారు. కొన్ని వర్గాలలో విభేదాలున్నా సమైక్యత సాధించబడిందని యీలా అన్నారు.

"పన్నులు చాల ఎక్కువనీ, అమ్మకం పన్ను ఉద్యోగులు వర్తకులపై "హంగామా" చేస్తున్నారనీ అందరికీ తెలుసు. ఈ విషయమై వ్యాపారులు తమ ఆందోళనను విస్తృత పర్చడమే గాక మిగిలిన వారు కూడ అలా చేయాలి వ్యాపారులు ఏ పార్టీ అధికారానికి రావడానికి ఓట్లిస్తిరోద్బుడి నారో ఆ పార్టీయే వారిపై పన్నుల భారాన్ని హెచ్చించినది. వ్యాపారులు వామ పక్షాల వైపు మొగ్గు చూపితే అధమం మునిసిపల్ ఎన్నికలలో అయినా అలా చేయాలి."

రైల్వే వర్క్‌షాపులు

శాస్త్రీయ పద్ధతిలో ఉత్పత్తి హెచ్చింపుకై స్కీములు

కొత్త ఢిల్లీ, ఆగస్టు 28

రెండవ ప్రణాళికాంతం వరకు ఇండియన్ రైల్వే వర్క్‌షాపులు అన్నింటిలో శాస్త్రీయ పద్ధతిలో ఉత్పత్తుల హెచ్చింపుకై స్కీములు అమలు పరచబడుతవి.

కొత్త ఢిల్లీలోనిరైల్వేబోర్డుఆఫీసులో ఒక ప్రొడక్షన్ డైరెక్టొరేట్ ఏర్పరచబడగలదు.

కేరళవ్యవహారాల్లో కేంద్ర జోక్యం తగదు

అక్కడి ప్రభుత్వ విధానానికీ, భారత కమ్యూనిస్టు పార్టీ విధానానికి తేడాలేదని శ్రీ అజయఘోష్ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 28

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వంమీద ప్రతిపక్ష నాయకులు కావించిన ఆరోపణలాధారంగా కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించడం భారత కమ్యూనిస్టు పార్టీకి అంగీకారం కాదనీ ఇది ఫెడరల్ విధానంలో అనుసరించదగిన పద్ధతి కాదనీ కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వ విధానానికీ భారత కమ్యూనిస్టు పార్టీ నిర్ధారించిన విధానానికీ వ్యత్యాసమేమీలేదనీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ నేడిక్కడ అన్నారు.

కేరళలో పరిశ్రమలకై విద్యాలతో వ్యవహారం నడపడం కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం చేసిన చిన్న పొరబాటన్నమాట నిజమేనంటూ యింకా మాట్లాడిన కేరళమంత్రివర్గపునర్నిర్మాణం జరుగబోదని అజయఘోష్ నేడు విలేఖరులగోష్ఠిలో వెల్లడించారు.

కేరళ కమ్యూనిస్టు పార్టీ పరిస్థితి ఏమాత్రం అస్తవ్యస్తంగా లేదనీ మీదుమిక్కిలి ప్రజల్లో పార్టీ మరింత పటిష్ఠమౌతున్నదని శ్రీఅజయఘోష్ అన్నారు.

"పదునారుమాట పాడి యైధరబెల్లు" నన్నసామెత ఆధారంగా కేరళ ప్రతిపక్ష నాయకులు ప్రచారం సాగుతున్నదనీ ఆ ప్రచారంలో, సత్యమాత్రంలేదనీ శ్రీ అజయ ఘోష్ పేర్కొన్నారు.

ఇప్పుడుగనుక కేరళలో జనరల్ ఎన్నికలు జరిపితే కమ్యూనిస్టులు ఓడిపోతారని కొందరంటున్న మాటలను ప్రస్తావించి అజయఘోష్ అసలిప్పుడీ ప్రసక్తి ఎందుకు వస్తుందో నాకవగాహన కోలేదన్నారు.

కేరళలో ఎన్నికల అనంతరం ఓటర్లజాబితాకు లేనిపోని పేర్లు అనేకం చేర్చారని కాంగ్రెసు వారులు తెచ్చిన ఆరోపణను ఆయన ఖండించి ఈ విషయంలో కేరళ న్యాయ మంత్రి వివరించి ఉన్నారుగాని దానికి తగినంత ప్రచారం జరుపబడలేదన్నారు దేవికోలం ఉపఎన్నికలప్పుడు ఓటర్ల జాబితాల్లో చేర్పడానికి కాంగ్రెసువారు 5959, కమ్యూనిస్టులు 3529 క్రొత్తపేర్లు ఇచ్చారనీ అవన్నీ జాబితాల్లో చేర్పబడ్డాయనీ ఎన్నికలైపోయేవరకూ ఎవరూ మాట్లాడలేదు గానీ తరువాతమాత్రం కమ్యూనిస్టులు 10 వేల పేర్లు-లేనిపోనివి-చేర్చారని ప్రచారం చేస్తున్నారనీ ఆయన పేర్కొన్నారు.

కేరళలో ప్రభుత్వం ఆందోళనకు గలఅవకాశాల్ని నిరాకరిస్తున్నదంటూ శ్రీ దామోదర మీనన్ కానించిన ఆరోపణను అజయఘోష్ ఖండించి ప్రతిపక్షనాయకులు కానించిన ఉపన్యాసాలకు స్థానిక పత్రికల్లోని రిపోర్టుల్ని చదివి వినిపించారు. పోలీసుల్ని, సైనికుల్ని ప్రభుత్వంపైకి రుగుబాటు చేయవలసిందిగా రెచ్చగొట్టే వారిని పరాష్ట్రములోనూ శిక్షించక వూరుకోరు అని ఆయన అన్నారు. ఆటువంటి ప్రసంగం ఒకటి శ్రీ పనంపల్లి గోవింద మీనన్ కానించి ఉన్నారట

కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని దింపివేయడానికి అన్ని అడ్డదారులను కాంగ్రెసు తొక్కుతున్నదనీ యీ విధముగా తమ ప్రభుత్వాన్ని పడవేయగలమని కాంగ్రెసు భావిస్తే అది పొరబాటు కాగలదని శ్రీ అజయఘోష్ అన్నారు.

కేరళను గురించి ప్రధాని నెహ్రూ కానించిన రిమార్కులు తనకు చాల బాధ కలిగించాయని ఇంతకుమించి శాసేమీ చెప్పదలచలేదనీ ఆయన తెలిపారు.

బహిరంగ సభలో ప్రసంగం

శ్రీ అజయఘోష్ నేడిక్కడ ఒక బహిరంగ సభలో కూడా ప్రసంగిస్తూ భారత కమ్యూనిస్టులు భారతదేశాన్ని కమ్యూనిస్టు కూటమిలో చేర్చాలని ప్రయత్నిస్తున్నారన్న ప్రధానినెహ్రూ రిమార్కును ఖండించారు. కమ్యూనిస్టులు ఏకూటమితోను ఇండియా చేరరాదన్న విధానాన్ని నిర్దుష్టంగా అమలుపరచాల్సిందిగా మాత్రమే ప్రభుత్వాన్ని కోరుతున్నట్లాయన చెప్పారు.

పాకిస్తాన్‌కు కానించే సైనిక సహాయం ఇండియాపట్ల శత్రుచర్యయేనని పాకిస్తాన్‌కు ఇలా సాయపడుతున్నందునవే నిర్మాణ కార్యక్రమాలకు వెచ్చించాల్సిన ధనాన్ని ఇండియా స్వయం రక్షణ చర్యలకు వృథావుచ్చవలసి వస్తున్నదనీ అమెరికా కుతైర్యంతో ఇండియా చెప్పాలనీ అజయ ఘోష్ కోరారు. ఇటువంటి అమెరికానుండే సహాయాన్ని అర్థించడానికి ఆర్థిక మంత్రి ప్రయాణమై వెళ్లడాన్ని ఆయన విమర్శించాడు. దేశంలో దాచబడి వాడకం లేకుండా ఉన్న 2500 కోట్ల విలువగల బంగారాన్ని (రిజర్వుబ్యాంకువర్యే ప్రకారం) వినియోగంలోకి తెస్తే ఎవరి సహాయమూ మనకక్కరలేదని ఆయన అభిప్రాయం వెల్లడించారు.

మరో ప్రపంచ సంగ్రామం సంభవించకుండా ప్రయత్నించి సఫలమైనందుకు ఆయన ప్రధాని నెహ్రూను అభినందించారు.

శ్రీ అజయఘోష్ కేరళ పరిస్థితుల్ని కూడా ప్రస్తావించి అక్కడ ప్రతిపక్షాలు విరుద్ధ పద్ధతిలో కృషిచేస్తున్నాయన్నారు. (యు-పి-ఐ-)

శ్రీరామాలయంలో హరిజన ప్రవేశం

భద్రాచలం, ఆగస్టు 28

గత శుక్రవారం నాడు సుమారు 500 మంది హరిజనులు, తదితరులు భద్రాచలంలో శ్రీ రామాలయంలో ప్రవేశించారు. పూజారులు వారందరికీ "ప్రసాదం" యిచ్చారు.

శ్రీ సి హెచ్. నరసింహం అధ్యక్షతలో భద్రాచలంలో జరిగిన ఏజన్సీ ప్రాంత హరిజన సమావేశం ఈ నిర్ణయాన్ని గైకొన్నది. సమావేశాన్ని ఆంధ్ర ప్రదేశ్ హరిజన సేవక్ సంఘ కార్యదర్శి శ్రీ వి నరసింహారావు ప్రారంభోత్సవం జేశారు.

సంఘ సంక్షేమ శాఖ డైరక్టర్ శ్రీ చంద్ర శేఖరన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆ తరువాత జరిగిన బహిరంగ సభలో అస్పృశ్యత నివారణను గురించి పలువురు ప్రసంగించారు.

సంఘ సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ చంద్ర శేఖరన్‌కు హరిజనులు మనమైన స్వాగతమిచ్చారు. శ్రీ డి. సత్యవతీరావు అధ్యక్షతలో గురువారం నాడు సమావేశం జరిగింది. శ్రీ సి. హెచ్. నరసింహం ప్రసంగించారు.

ఆ మరునాడు డైరెక్టర్ హనుమకొండ, ప్రభుత్వ ప్రోయ ఉచిత బోర్డింగ్ గృహం సందర్శించారు.

మన సరిహద్దుపై పాకిస్తాన్ కాల్పులు

రాజ్య సభలో ప్రశ్నలకు నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, ఆగస్టు 28

పాకిస్తాన్ మన తూర్పు సరిహద్దులోని తుకెర్ గ్రామం ప్రాంతాన్ని ఆక్రమించుకోగా దానికి ప్రతిగా మరో పాకిస్తాన్ ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలని ఇండియా భావించడంలేదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయములో అన్నారు. ఈ ప్రాంతంనుండి ఉపసంహరించుకో వలసిందిగా ఇండియా పాకిస్తాన్‌ను కోరింది.

సరిహద్దు సంఘటనలపై అనేక ప్రశ్నలకు జవాబిస్తున్న శ్రీ నెహ్రూ ఉభయ సరిహద్దులలో జిల్లా అధికారులమధ్య కుదిరిన అనేక యుద్ధ విరమణ ఒప్పందాల్ని పాకిస్తాన్ ఉల్లంఘించినదని అన్నారు.

పాకిస్తాన్ తరచు కాల్పులు జరుపుతున్నందుకు సరిహద్దు ప్రాంత ప్రజలు భయకంపితులవు తున్నారని ఆయన అన్నారు.

గమనిక

నేడు రాఖీ పౌర్ణమి సందర్భంగా మా కార్యాలయమునకు సెలవు. కావున రేపటిపత్రిక వెలువడదు.

మేనేజర్
గోలకొండ పత్రిక.

యు. పి. ఐ. ఆఫీసుమార్పు

హైద్రాబాద్, ఆగస్టు 28

యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా (యు పి. ఐ.) కార్యాలయం సైఫాబాదులోని గోపీహోటల్ ప్రక్క నేగల "రోషన్ మంజిల్"కు మార్చబడింది. టెలిఫోన్ నంబర్లు మాత్రం 3226. 2969గానే ఉంటాయి.

బిహార్ వరదల్లో 20 లక్షల మంది కినష్టం

కొన్నిచోట్ల గ్రామాలకు గ్రామాలే కొట్టుకు పోయాయట

పాట్నా, ఆగస్టు 28

ఉత్తర బిహార్‌లో యీయేడు వరదలవల్ల 20 లక్షల మందికి నష్టం వాటిల్లింది; పంటచేలెన్నో కొట్టుకుపోయాయి అనేక గృహాలు కూలిపోయాయని తెలుస్తున్నది. కోసీ, కమలబాలన్, బాగమతి, బర్హా, గండక, మెహినీ నదులు కట్టలు త్రెంచుకు ప్రవహించి దర్భాంగా చాంపరాన్ జిల్లాలలో భూముల్ని ముంచివేశాయి.

ఈ నదులవరద నీటివల్ల ఒక్క దర్భాంగా జిల్లాలోనే 1200 గ్రామాలలో నివసిస్తున్న 15 లక్షల మందికి నష్టం వాటిల్లింది. ఇక చంపరాన్ జిల్లాలో 478 చదరపుమైళ్ళ ప్రాంతం నీటిమునిగిపోయి, కోతకువచ్చిన పంట నాశనమైంది. 8 వేల ఇళ్ళు కూలిపోవడమో లేదా కొటుకుపోవడమో జరిగింది.

కోసినది వరదల మూలంగా 200 చదరపుమైళ్లలో నివసించే మూడు సబ్‌డివిజన్‌లకు చెందిన లక్షన్నరమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. కోసీ పొంగినందున దర్భాంగా జిల్లా ఎక్కువగా దెబ్బతిన్నది. అనేకచోట్ల వరద నీరు ఇళ్ళకప్పుల్ని కూడా అంటింది. మూడువందల ఇండ్లు కొట్టుకుపోయాయి. ఎన్నోగ్రామాలుఆచోటికి లేకుండా తయారయ్యాయి. వరదతీసిన తరువాత మునుపుఉన్న గ్రామాలు అనేకం ఇకపై కన్పడక పోవచ్చునన్నంతగా నష్టం వాటిల్లింది. దర్భాంగా నగరమే సగంవరకూ మోకాటిలోతు నీటిలోఉంది.

[యు- పి- ఐ.]

యు. పి. వరదల్లో 11600 గ్రామాలకు నష్టం

24 లక్షల ఎకరాలభూమికి ముంపు

లక్నో, ఆగస్టు 28

ఉత్తరప్రదేశ్‌లోని నదుల్లో వరదల వల్ల రాష్ట్రంలోని 40 జిల్లాలలోను 11వేల 600 గ్రామాలకు నష్టంవాటిల్లిందనీ 41700 గృహాలు కొట్టుకుపోయాయనీ, 24లక్షల ఎకరాలభూమి నీటిమునిగిపోయిందనీయీవేళయు పి. అసెంబ్లీలో రివెన్యూమంత్రి తెలియజేశారు.

ఈవరదల్లో యిప్పటికి 845 వుపులుచనిపోయాయనిఆయనఅన్నారు

వరదబాధితుల సహాయానికై 12 5 లక్షలరూపాయలను రాష్ట్రప్రభుత్వం ఇచ్చింది. [యు పి.ఐ]

గోదావరి వరదమట్టం పెరుగుదల

గంటకు అడుగుచొప్పున

భద్రాచలం, ఆగస్టు 28

గోదావరి నదిలో నీటిమట్టం త్వరితగతిని హెచ్చుతున్నది. గంటకు ఒక అడుగుచొప్పున పెరుగుతున్న యీనీటిమట్టం నేటి సాయంత్రం 7-30 గంటలకు 40 అడుగులుంది. అంచేప్రమాదస్థాయికి 10 అడుగులు మాత్రమే తక్కువ

గవర్నర్ వస్తున్నారని రోడ్లకు మరమ్మతులు

మహబూబ్‌నగర్ జిల్లాలో సంరంభం

మహబూబ్‌నగర్, ఆగస్టు 28

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమ సేన్ సచార్ మహబూబ్‌నగరం జిల్లా పర్యటనకై సెప్టెంబరు 1 న రానున్నందున ఇక్కడ ఎంతో సంరంభంగా ఉంది. పురపాలక సంఘ ఉద్యోగులు పట్టణ విధుల్నీ మిట్టగల్లాలు లేకుండా మరమ్మతు చేయిస్తున్నారు ఇదేరీతిగా వనపర్తి, నారాయణపేటలలో కూడా పురపాలక సంఘమువారు చురుకుగా మరమ్మతు పని చేపట్టి నిర్వహిస్తున్నారు. స్థానిక అధికారులు, ప్రజలు, గవర్నర్ రాక సందర్భముగా అలంకరణకు యత్నిస్తున్నారు మహబూబు నగరంనుండి నారాయణపేట వనపర్తి, లోయిల్ సాగరులకుపోయే ఆర్. టి. డి. బస్సు మార్గాలన్నీ, జిల్లా సి డబ్ల్యు. డి. ఉద్యోగులు రాత్రింబవళ్ళుకృషి చేసిసరిచేస్తున్నారు. ఆయా ప్రదేశాలలో ప్రజలు ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక కాంగ్రెసు నాయకులు గవర్నరుకు ఘనమైన స్వాగతము నిచ్చుటకు పూనుకొంటున్నారు. శ్రీ సచార్ తమ యీ పర్యటన సందర్భంగా పల్లెటూరి ప్రజలను కూడ కలసి వారి కష్ట సుఖాలను తెలుసుకొంటారని తెలుస్తున్నది.

(స్వ వి.)

విమాన ప్రమాదం జరిగి ప్రయాణీకులుసురక్షితం!

మిన్నెపోలిస్ (మిన్నెసోటా,) ఆగస్టు 28

ఈవేళఉదయం మిన్నెపోలిస్ విమానాశ్రయంనుండి బయలుదేరిన ఒక అమెరికన్ విమానం ప్రమాదానికి గురై మండిపోయిన సందర్భముగా అందులోఉన్న 60 మంది ప్రయాణీకులూ సురక్షితంగా బయటపడ్డారు. కొందరికిమాత్రం కొద్దిపాటిగాయాలు తగిలాయి

రోం నుండి చేరిన ఒకవార్త ప్రకారము కాటిగ్నానో అను నగరంవద్ద ఒక బస్సు ప్రక్కన లోయలోకి పడిపోయినందున 40 మంది గాయపడ్డారని తెలిసింది. బస్సు డ్రైకులు పని చేయనందున గతరాత్రి ఈ ప్రమాదం జరిగింది.

తాను తీసుకునే చర్య అమెరికా ఇప్పుడేచెప్పలేదట

చైనా సైనికాధికారుల ప్రకటనలు బెదిరింపులు మాత్రమేనని స్టేట్‌శాఖ అభిప్రాయం

తైపే, ఆగస్టు 28

జాతీయచైనా అధీనంలోఉన్న క్విమోయ్‌దీవిని మట్సూను విముక్తపరచడం తథ్యమని నవచైనాలోని ప్యూకీన్ రాష్ట్రంలో విడిసిఉన్న కమ్యూనిస్టు సైనికాధిపతులు ఒక బ్రాడ్‌కాసుద్వారా జాతీయ చైనా ప్రజలనుద్దేశించి ప్రకటించారు. ఈ సైనికాధిపతుల ప్రకటనల్ని పెకింగు రేడియో ప్రసారం చేసింది.

క్విమోయ్, మట్సూ దీవులను విముక్తం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని కమ్యూనిస్టు సైనికాధిపతులు కానించిన ప్రకటనపై నేడు అమెరికా స్టేట్‌శాఖ ప్రతినిధి ఒకరు తానేమీ వ్యాఖ్యానించేదీ లేదన్నాడు. కమ్యూనిస్టుకమాండర్లుజాతీయ చైనా సేనలను ఉద్బోధిస్తూ యీ పరిస్థితుల్లో యుద్ధానికి దిగకుండా వైదొలగిపోవడం మంచిదని పేర్కొన్నారు కూడా. కాగా యీ ప్రకటనలన్నీ జాతీయ చైనా సైనికుల్లో భీతావహాన్ని కల్పించి మానసికంగా లొంగదీసుకోడానికి ఉద్దేశించివేసినవి అమెరికా స్టేట్‌శాఖ ప్రతినిధి ఒక అభిప్రాయం వెల్లడించాడు.

ఒకవేళ కమ్యూనిస్టు చైనా పూర్తిగా యాదవులపైన యుద్ధాన్ని ప్రకటిస్తే అమెరికా సేనలు ఫార్మోజా రక్షణకు కదిలివెళ్తాయాఅన్న ప్రశ్నకాయన అనేక రకాలైన సైనిక వ్యవహారాల ముందుచూపు దృష్ట్యా అటువంటి పరిస్థితిలో అమెరికా సేనలు ఏమిచేస్తాయన్నది యిప్పుడే తెప్పడం కష్టమని ఆతడు పేర్కొన్నాడు.

అమెరికా తనసేనల్ని పంపవలసి వస్తే అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ముందుగా తన రాజకీయ సైనిక నిపుణులను సంప్రదించగలడట.

ఫార్మోజా రక్షణకు క్విమోయ్, మట్సూ దీవులంతా ప్రధానంశాఖ పోయినా గత మూడేళ్ళుగా యీదీవులపై అడపాదడపా దాడులు జరుగుతున్నాయనీ జాతీయచైనా సేనలలో మూడోవంతు యీదీవుల్లో నిలవబడిందనీ తెలుస్తున్నది. బహుశా యీ మూడోవంతు సైన్యాన్ని త్యాగం చేయవలసివచ్చినా యు.ఎన్. అంగీకరించవచ్చునని కూడా ఒక అభిప్రాయం తెలుపబడింది. [యు పి ఐ]

దక్షిణాఫ్రికాలో వర్ణ వివక్షణ

జనరల్ అసెంబ్లీ 18 వ సమావేశం పరిశీలించాలని సిలోన్ కూడ అభ్యర్థన

కొలంబో, ఆగస్టు 28

దక్షిణ ఆఫ్రికాలోని వర్ణ వివక్షణ విధానం గురించి జనరల్ అసెంబ్లీ 18 వ మహాసభ పరిశీలించాలని మరో 10 దేశాలతోపాటు సిలోన్ కూడ ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి హామర్షెల్డును కోరింది.

అరబ్ రిపబ్లిక్, ఘానా మలయా, ఫిన్, ఇండియా, ఇండోనీషియా, హైతి, ఇరాన్, ఐర్లాండ్, ఉరుగ్వే కూడ తేలా కోరినవి.

ఎ. ఐ. సి. సి. సేవకులకు వాలంటీర్ల తయ్యారీ

శిక్షణ కేంద్రాలకై ఏర్పాట్లు

హైద్రాబాద్, ఆగస్టు 28

హైద్రాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో(గాంధీభవన్ వెనుక)అక్టోబరు 24, 25, 26 తేదీలలో జరిగే ఎ. ఐ. సి. సి. సేవకుల వలంటీర్లుగా పనిచేసే నిమిత్తం 500 మంది మగవాళ్ళనీ 250 మంది మహిళల్ని తయారుచేయడానికి ఏర్పాట్లు సాగుతున్నాయి.

ఎ. ఐ. సి. సి' కార్యాలయానికి చెందిన శ్రీ ఎస్. ఎస్. సుబ్బారావు నిన్న హైద్రాబాద్‌వచ్చి సెప్టెంబరు మూడో వారంలో ప్రారంభంకాగల ఆఫీసర్ల శిక్షణ శిబిరం ఏర్పాటయ్యే స్థలాన్ని పరిశీలించారు ఈ శిబిరంలో వందమంది(పురుషులు స్త్రీలుకూడా)కి శిక్షణ ఇస్తారు.

వాలంటీర్ల తయ్యారీ కార్యక్రమాల్ని అఖిలభారతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎ. ఐ. సి. సి వాలంటీర్ల విభాగానికి చెందిన శ్రీ శాకూర్ భాయ్‌పా యిక్కడికి రాగలరట (యు-పి-ఐ)

చదువుపైనే దృష్టిని కేంద్రీకరించండి

విద్యార్థులకు మేయర్ శ్రీ ముదిరాజ్ విజ్ఞప్తి

హైద్రాబాద్, ఆగస్టు 28

హైద్రాబాద్ మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ నిన్న వివేకవర్ధనీ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ ప్రారంభోత్సవానికి అధ్యక్షతవహిస్తూ విద్యార్థులు రాజకీయాలలోపాల్గొనక తమ చదువుపైనే దృష్టిని కేంద్రీకరించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ శుక్లా ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైనది. కొత్తగా నిర్మించబడినఉపాధ్యాయులహాలుకు మేయర్ ప్రారంభోత్సవం చేశారు.

మేయర్ తన ప్రసంగంలో ఈ పాఠశాలఅభివృద్ధికి కార్పొరేషన్‌వారు పూర్తిసహకారాన్ని వాగ్దానం చేశారు.

విద్యార్థులు క్రమశిక్షణగల పౌరులుగా తయారవడానికిగాను కష్టించి చదవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీలో మెదడువాపు వ్యాధికి ఇరువురి మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 28

ఢిల్లీ నగరంలో పిల్లలకు సంక్రమించే మెదడు వాపు వ్యాధివల్ల నిన్న ఒకరు నేడొకరు ఇర్విన్ ఆసుపత్రిలో చనిపోయారని వెల్లడించ

చీఫ్ జస్టిస్ (మీర్ మజ్లిస్) హైకోర్టు (రిటైర్డు) అభిప్రాయము

నేను డా॥ ఎస్. ఎం లుఖ్మాన్ గారిని గురించి తరుచుగా దిన పత్రికలలో చదువుచుండుటయే గాక శ్రీ అసదుల్లా రిటైర్డు మున్సిఫ్ మేజస్ట్రేట్ గారినుండి వినుచుంటిని మరియు నా కండ్ల పరీక్ష చేయించి నతర్వాత నమ్మిక కలిగినది. ఒక కంటి అద్దముల జోడుగూడ చేయించితిని. నమ్మదగిన దనుటకు సందేహములేదు. డాక్టర్ లుఖ్మాన్ గారు ప్రతి పనిని నిశితదృష్టితో పరికించి బహు జాగ్రత్తగా నిర్వహింతురు. ప్రతివారి అనుమానమును తగు జవాబుతో పోగొట్టును. వీరు పనిలో నిమగ్నమైయుండుటవల్ల నేను చాలసేపు వీరి షోరూం,

జనతా ఆప్టీషియన్స్

నిజాంపాహిరోడ్‌లో

గడుపుటతటస్థించినది. పని పూర్తియగువరకు తన విశ్రాంతిని కూడ లక్ష్యపెట్టరు. ఇదే సుగుణము వారి విజయమునకు కారణము. ఇదేమాదిరి దిన దినము విజయపరంపర చేకూర్చి అభివృద్ధి కలుగజేయుటకు భగవంతుని ప్రార్థిస్తున్నాను.

(సం)

తేది. 6-2-57.

భారతదేశంలో క్షయవ్యాధి సర్వే

హైదరాబాదు, ఆగస్టు 28

హైదరాబాద్, మదనపల్లి,కలకత్తా, ఢిల్లీ, తిరువనంతపురం, పాల్నా మొదలాలలో నగరాలలోనూ చిన్న పట్టణాలలోనూ, గ్రామసీమలలోనూ భారత వైద్య పరిశోధనాసంస్థ క్షయ వ్యాధి సర్వే జరిపిందని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి పి. కర్మార్కర్ లోకసభలో శ్రీమతి ఈలా పాల్ చౌదరి, సర్దార్ ఇక్బాల్ సింగ్, శ్రీరామ్ క్రిషన్, శ్రీ హేమబారువాలు అడిగిన ఒకప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం చెబుతూ పేర్కొన్నారు.

1958 జూన్ వరకూ జరిగిన సర్వేలో నివేదికనుబట్టి, పల్లె ప్రాంతాలలోగా, చిన్న పట్టణాలలోనూ, నగరాలలోనూ క్షయవ్యాధి వ్యాపిస్తోందనీ, సర్వేజరిగిన ప్రాంతాల జనాభాలో నూరిట రెండు వంతుల భాగం ప్రజలు క్షయవ్యాధితో బాధపడుతున్నారని తెలుస్తోందనీ శ్రీ కర్మార్కర్ తెలియజేశారు.

పరీక్షించిన వ్యక్తుల సంఖ్య, ఖర్చు పెట్టిన సొమ్ము– యీ మొదలైన వివరాలనుకూడా మంత్రి ప్రకటించారు.

ఈ సర్వేవల్ల తెలిసిన విషయాలు టూకీగా ఇవి:

1. వివిధ ప్రాంతాలలో ప్రతి వెయ్యి మందికి 7 నుంచి 80 మందివరకూ క్షయవ్యాధి గ్రస్తులుగా ఉన్నారు.

2. గ్రామాలలోనూ, చిన్న పట్టణాలలోనూ నగరాలలోనూ క్షయవ్యాధి వ్యాప్తి మొదట్లో అనుకున్నంత ఎక్కువగా లేదు.

3. ఆడ వారిలోకంటే మగవారిలోనే ఎక్కువమంది క్షయ రోగులున్నారు.

4. 5-34 వళ్ళమధ్యవయస్కులలో కంటే 45 వళ్ళకు పైబడిన వారిలోనే క్షయవ్యాధి ఎక్కువగా వ్యాపిస్తోంది.

5. పరీక్షలో 'పాజిటివ్' వచ్చిన వారి సంఖ్య వివిధ ప్రాంతాలలో వెయ్యికి 1 నుంచి 11 వంతులుఉంది.

క్షయవ్యాధిని నిర్మూలించడానికి భారత ప్రభుత్వం జాతీయక్షయవ్యాధి నివారణ కార్యక్రమాన్ని రూపొందించింది. ఆ కార్యక్రమంలో చేర్చిన పథకాలివి:

1. బి-సి-జి టీకాల ఉద్యమాన్ని మరింత ప్రబలం చేయడానికి కేంద్ర పన్నిధిల నివ్వడం.

2 క్షయవ్యాధి లక్షణాలను కనిపెట్టి. చికిత్సా సౌకర్యాలను విస్తృత పరిచేందుకు 8 వందల చికిత్సా కేంద్రాలను ఏర్పరచడం లేదా అభివృద్ధి చేయడం.

3 క్షయవ్యాధి చికిత్సా ప్రదర్శన, శిక్షణ కేంద్రాలను పరిహీనంటిని నెలకొల్పడం.

4. క్షయవ్యాధి గ్రస్తులకు నాలుగు నేల పడకల నేర్పాటు చేయడం.

5. క్షయరోగం నయమైన వారికి 8 పునరుపాధి కేంద్రాలను నెలకొల్పడం.

ఐ. ఏ. ఎస్. అభ్యర్థులకు ఉపయోగపడే ప్రసంగం

హైదరాబాద్, ఆగస్టు 28

ఐ-ఏ-ఎస్ తదితర పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల ప్రయోజనార్థం ఉస్మానియా పట్టభద్రుల సంఘంవారు రేపు సాయంత్రం 6 గంటలకు సంస్థ కార్యాలయంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ సోషియాలజీ లెక్చరర్ ఫాసన్ అన్సారీ ప్రసంగిస్తారు.

విళంబి సం॥ నిజశ్రావణ శుద్ధ పూర్ణిమ
వ 11-23 శతభిషం ౨॥ 2-51
ఉ.వ. 8-38 మొ: 10-22 వరకు
రాశి పున్నమ
(శాలివాహన శకము: 7-6-1880)
1958 ఆగస్టు 29 శుక్రవారము.

విళంబి సం॥ నిజశ్రావణ బ॥ పాడ్యమి
వ 1-0 పూ॥ భా॥ తె 5-18
ఉ. వ 9-14 మొ:11-40 వరకు
పుబ్బ కార్తె
(శాలివాహన శకము: 8-6-1880,
1958 ఆగస్టు 30 శనివారము.

లఘుత్వములోని మహత్వము

"ఈ యుగము అధిక పరిమాణంలో, పెద్ద మొత్తంలో పని జరుపవలసినటువంటి సమయం. అటువంటప్పుడు మీచిన్న పరికరములు యెంత వరకు ఉపయోగపడ గలవు?" అని ప్రజలు అంటుంటారు మహత్, మహత్తరమేగాకమహత్తమమగుపరిమాణము కావలెనని కోరుచున్నాను."

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 ఆగస్టు 29
శుక్రవారము

పాకిస్తాన్‌లో విద్వేష ప్రచారము

భారతదేశము పట్ల పాకిస్తాన్‌లో బాధ్యతగల నాయకులు విపరీతమైన విద్వేష ప్రచారమును కొనసాగించుచున్నారు.

ఈ విద్వేష ప్రచారము పాకిస్తాన్ అవతరణ జరిగిన నాటినుండి నిరంతరముగా జరుగుచున్నది. ముస్లిం లీగు రాజకీయాలకు వారసులైన యీ నాయకులు భారతదేశ దూషణతమముఖ్య కర్తవ్యముగా భావించుచున్నట్లు తోచుచున్నది. తమ ప్రసంగాలలో విషమును వెలిగ్రక్కుచు, పాకిస్తాన్ నాయకులు అనుసరించుచున్న ధోరణి అత్యంత సంతాపకరముగా నున్నది. ఈ మనస్తత్వమును పాకిస్తాన్ నాయకులు వదలిపెట్టవలసి యుండును.

రాజ్యసభలో విదేశాంగ విధానమును గూర్చి మాట్లాడుచు భారతప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ యీ విద్వేష ప్రచారమును గూర్చి ప్రస్తావించియున్నారు. పాకిస్తాన్ నాయకులలో నొకరైన మిస్టర్ ముమ్తాజ్ దౌలతానా, పాకిస్తాన్ పార్లమెంటులో మాట్లాడుచు, యే విధమైన సందర్భము లేకపోయినప్పటికిని, అనవసరముగా భారతదేశ ప్రసక్తినిదెచ్చి.దూషణముగావించి భారతదేశమునకు సంబంధించిన సమస్త విషయాలను ద్వేషించుట అవసరమని ఉద్బోధించినాడు. ఈ మనస్తత్వము అత్యంత శోచనీయమైనది. తుదకుతనసోదరి హిందూదేశమునకు వచ్చి, బెనారస్ చీరను కొని తీసికొని వెళ్ళినచో, తన సోదరిని గూర్చి తానుసిగ్గుపడవలసి యుండునని మిస్టర్ దౌలతానా చెప్పిన మాటలుపాకిస్తాన్‌లోయే విధముగా అలోచనలు జరుగుచున్నవో వెల్లడిచేయుచున్నవి.

పాకిస్తాన్ ప్రభుత్వ విధానముకూడ ఉభయదేశాలస్నేహ సంబంధాలకు యేమాత్రము అనుగుణముగాలేదు. తన కన్ను ఒకటి పోయిన పర్వాలేదు కాని యెదుటివానికండ్లు రెండూపోవలెనని పూర్వము యెవరోయొకరు భగవంతుని ప్రార్థించినఉదంతము పాకిస్తాన్ ధోరణి జ్ఞప్తి చేయుచున్నది. కొంత కాలము నుండి పాకిస్తాన్ చేయుచున్న కాల్పులు సరిహద్దులపైన, జరుపుచున్న సంఘర్షణలు పత్రికా పాఠకులకు అందరికిని సుపరిచితమైయున్నవి. రాజ్యసభలో చర్చ సందర్భమున శ్రీహృదయనాథ్ కుంజ్రూగారు ఉద్ఘాటించినట్లుగా పాకిస్తాన్ అనుసరించుచున్న పద్ధతులు మన దేశములోని ప్రజల తీవ్ర అసంతృప్తి ఆందోళనలకు, ఆగ్రహమునకు కారణభూతములైనవి. ఇటువంటిపద్ధతులనుఅనుసరించి తనప్రజలకు పాకిస్తాన్ తన బలప్రదర్శన గావించవలెనని ఉద్దేశించు చున్నట్లు తోచుచున్నది. ఈ బెదరింపుల వలన యెటువంటి ప్రయోజనము కలుగజాలదు. తాటాకులచప్పుళ్ళకు కుందేళ్ళు బెదర జాలవను లోకోక్తిని పాకిస్తాన్ నాయకులుగమనించవలసి యుండును. ఇటువంటి అవివేకమైన పద్ధతులను పాకిస్తాన్ మార్చుకొనవలసి యుండును.

పాకిస్తాన్‌లో జరుగుచున్న విద్వేష ప్రచారము మరియు పాకిస్తాన్ ప్రభుత్వము వివిధ రక్షణ సంధులలోను, సైనిక కూటాలలోనుచేరి, ప్రోగుచేయుచున్న ఆయుధ సామగ్రి, దుష్ట ఫలితాలకు దారితీయగల అవకాశము కలదని శ్రీ నెహ్రూ తెలిపి యున్నారు. బాగ్దాదు సైనిక కూటమి మొదలైన వానిలో చేరినందుకు ప్రతి ఫలముగా, పాకిస్తాన్‌కు ప్రపంచ అగ్రరాజ్యాలలో కొన్నియిచ్చుచున్న ప్రోత్సాహము భారతదేశము గమనించక తప్పదని కూడ యీ సందర్భమున శ్రీ నెహ్రూ వాచ్చరించియున్నారు. ఈ నాడుపాకిస్తాన్‌లో పెద్దయెత్తునసైనికసన్నాహాలు, ఆయుధ సేకరణలు జరుగుచున్నవి. మనముపీనిని జాగ్రత్తగా పరిశీలించవలసి యుండును. మొత్తముమీద గడచిన దశాబ్దములో పాకిస్తాన్ విధానాలపట్ల మనకు కలిగిన అనుభవము సుహృద్భావమునకు అనుగుణముగాలేదని నిస్సంశయముగా చెప్పవచ్చును. అందుచేత పాకిస్తాన్‌లో విదేశాల సహాయ సహకారాలతో జరుగుచున్న ఆయుధాల సేకరణ, సైనిక విన్యాసాదులను గూర్చి మనము సర్వదా అప్రమత్తులమై యుండ వలసి యున్నది

ఆహార ధాన్యాల దిగుమతులు

ప్రభుత్వం వెచ్చించిన సొమ్ము

న్యూఢిల్లీ, ఆగస్టు 28

రెండవ పంచవర్ష ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలోనూ తిండి గింజలు దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం దాదాపు 278 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. ప్రణాళిక మూడవ సంవత్సరంలో ఆహార ధాన్యాల దిగుమతికి బడ్జెటులో 111 కోట్ల రూపాయల సొమ్ము కేటాయించారు. అందులో 16 కోట్ల రూపాయలు రవాణా ఛార్జీల నిమిత్తం కేటాయించారు. రెండవ ప్రణాళిక తొలి రెండేళ్ళలోనూ ఆహార ధాన్యాల దిగుమతికి రవాణా ఛార్జీలుగా దాదాపు 7 కోట్ల రూపాయలు వెచ్చించారు.

లోక్‌సభలో శ్రీ ఎస్.ఎన్. ద్వివేది అడిగిన ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ. కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖామంత్రి ఈ సమాచారం తెలియజేశారు,

క్షయ వ్యాధి నుంచి కోలుకున్న వారికి ఉపాధి కల్పన

హైదరాబాదులో ఒక కేంద్రం స్థాపన

న్యూఢిల్లీ, ఆగస్టు 28

వ్యాధి నయమైన క్షయ రోగులకు హైదరాబాదులో పునరుపాధి కల్పన కేంద్రాన్ని నెలకొల్పాలన్న ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది

లోకసభలో శ్రీపాణిగ్రాహి, శ్రీ సుబోధ్ హాండా, శ్రీ ఎస్. సి. సామంతా అడిగిన ఒకప్రశ్నకు కేంద్ర ఆరోగ్య మంత్రి సమాధానం చెబుతూ పై సమాచారం తెలియజేశారు.

వ్యాధి నుంచి కోరుకున్న క్షయ రోగులకు ఢిల్లీ, లక్నో, ఘుబులియా (పశ్చిమ బెంగాలు) పూనా, అమర్‌గఢ్ (బొంబాయి) మైసూరులలో కూడా పునరుపాధి కల్పన కేంద్రాలను నెలకొల్పడానికీ, మద్రాసులో ఇప్పుడు ఉన్న కేంద్రాన్ని విస్తృతపరచడానికీ సంబంధించిన ప్రతిపాదనలను కూడా కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందనీ, ఒరిస్సాప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి అనలు ప్రతిపాదనలు పంపనే లేదనీకూడా శ్రీకర్మార్కర్ వెల్లడించారు.

పశ్చిమ ఆసియా సంఘటనలు

భారతదేశ కృషికి వైనా ప్రజల సంతృప్తి

హైదరాబాద్, ఆగస్టు 28

చైనాలోని విద్యా కార్యకర్తల సంఘ ఉపాధ్యక్షుడు ఫాయింగ్ మింగ్ అఖిలభారత ప్రాథమికోపాధ్యాయుల ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. శేషయ్యకు వ్రాసిన లేఖలో యిలా పేర్కొన్నారు. "సామ్రాజ్య వాదుల దురాక్రమణకు వ్యతిరేకంగా మన సోదర అరబ్ ప్రజలు జరుపుతున్న సమరాన్ని ఆసియా, ఆఫ్రికా శ్రామిక జనం ఏకకంఠంతో బలపర్చగలదని చైనా అభిప్రాయ పడుతున్నది. సామ్రాజ్యవాదులకు కు ఈ రెండు ఖండాల ప్రజలేగాక మొత్తం ప్రపంచము చుక్కెదురు కావడంతో వారు నూయజ్ సంఘటనలోకంటె ఎక్కువ పరాజయాన్ని ఎదుర్కొగలరు.

లెబనాన్, జోర్డాన్‌లపై అమెరికా, బ్రిటన్ సేనలు జరిపిన దాడిని అడ్డగించడానికి భారతప్రభుత్వంకూడ కృషిచేయడం చైనా ప్రజలకు చాల సంతృప్తిని కలిగించినది.

చైనాలో జూలై 17 నుండి 25 వరకూ 2000 నగరాలలో నిరసన సభలు జరుపబడినవి. 640 లక్షల మంది ప్రజలిందు పాల్గొన్నారు."

(ఎ. ఎన్. ఎస్.)

.....

600 ఎకరాల భూమి

రిజర్వు ఫారెస్టు ప్రాంతంలోకి మార్చేయకూడని విరమించాలని అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 28

ఎమ్. ఎల్. సి. లు ఐ. సదాశివం, వై. ఈశ్వరరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి సంజీవరెడ్డికి ఈనెల 25 న సమర్పించిన మెమొరాండంలో వెంగలమ్మ చెర్వు, చెర్లోపల్లి, నర్సంపల్లి, యేవిచిన్నయ్యపల్లి గ్రామాలలో 600 ఎకరాల బంజరుభూమిని అక్కడి రైతులు చాలా వ్యయప్రయాసల కోర్చి సాగులోకి తెచ్చారని ఈభూముల గత 60, 70 సంవత్సరముల నుండి వీరు అనుభవిస్తుండగా ఇప్పుడు దీనిని రిజర్వు ఫారెస్టు క్రిందికి తీసుకొన సంకల్పింపబడినదని తెలిపినారు.

ఈగ్రామాలలో పట్టాభూమి చాలా కొద్దని ఈ 600 ఎకరాల అభివృద్ధికి దాదాపు ఒక లక్ష రూపాయల వరకు రైతులు వెచ్చించారని కావున ఈ భూమిని రిజర్వు ఫారెస్టు ప్రాంతం క్రిందికి తీసుకొనరాదని ఈ ఎమ్.ఎల్. సి. లు కోరారు. ముఖ్య మంత్రి ఈ విషయాన్ని పరిశీలించి న్యాయాన్ని చేకూర్చుటకు హామీ ఇచ్చారు.

.....

ఆహార పదార్థాలు, మందులు

ఆక్ట్రాయి అమ్మకంపన్నులను తీసివేయాలని అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 28

కమ్యూనిస్టు పార్టీ హైద్రాబాద్ నగర కమిటీకార్యదర్శి కె. మహేంద్ర వ్యాపారస్తుల న్యాయమైన ఇబ్బందుల నివారణకు వారి ప్రతినిధులతో సంప్రదింపులు జరుపాలని కోరారు.

మహేంద్ర ఒకప్రకటనలో వ్యాపారస్తులు నేడు జరుపుచున్న హర్తాళ్‌ని సమర్థిస్తూ ఆహార పదార్థాలు మరియు మందులపై ప్రభుత్వం వెంటనే అమ్మకం పన్నును, ఆక్ట్రాయి పన్నును తొలగించాలని సింగిల్ పాయింట్ సేల్స్ టాక్సును అమలు పరచాలని ఆక్ట్రాయి పన్నును గూర్చి వ్యాపారస్తులతో ఒక అంగీకారానికి రావాలని అభ్యర్థించారు రాష్ట్ర ప్రభుత్వాన్ని.

షెడ్యూల్డు కులాల సంక్షేమ కార్యక్రమాలు

ఆంధ్రప్రదేశ్‌కు 61.28 లక్షల రూపాయలు కేటాయింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 28

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల సంక్షేమ కార్యక్రమాలకు 1958–59వ సంవత్సరంలో వివిధ రాష్ట్రాలకు తాత్కాలికంగా 9 27 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందనీ పై మొత్తంలో 671 55 లక్షల రూపాయలు షెడ్యూల్డు తెగల సంక్షేమానికీ, 255 52 లక్షల రూపాయలు షెడ్యూల్డు కులాల సంక్షేమానికనీ కేంద్ర దేశీయాంగ ఉపమంత్రి శ్రీమతి వయొలెట్ ఆల్వా లోక్‌సభలో శ్రీ దాల్జిత్‌సింగ్ ప్రశ్నకు చెప్పిన సమాధానంలో వెల్లడించారు. ఈకేటాయింపు ఫలితంగా ఆంధ్ర ప్రదేశ్‌కు 61.28 లక్షల రూపాయలు, మద్రాసు రాష్ట్రానికి 54.05 లక్షలు, మైసూరుకు 80.20 లక్షల రూపాయలు లభించగలవు. ఒరిస్సాకి 99.19 లక్షల రూపాయలు.

ఆదిమవాసి విద్యార్థులకు సాంకేతిక శిక్షణ సంస్థలు

ఆదిమవాసి విద్యార్థులకు ఒరిస్సా, మణిపూరు, బీహారులలో నాలుగు సాంకేతిక శిక్షణ సంస్థలు కేంద్ర ధనసహాయంతో నెలకొల్పడమైనదనీ, మధ్య ప్రదేశ్‌లో ఒక సంస్థ ఏర్పాటవుతున్నదనీ, అస్సాంలో మాత్రం ఈ పథకం ఈ సంవత్సరం కార్యక్రమంలో చేర్చారనీ, షెడ్యూలు కులాలవారికి ప్రత్యేక సంస్థలు అవసరం లేదని భావించి ప్రస్తుతం వున్న సంస్థలలో కొన్ని స్థానాలు ప్రత్యేకించడం జరిగినదనీ కేంద్ర దేశీయాంగ ఉపమంత్రి శ్రీమతి వయొలెట్ ఆల్వా శ్రీ బి. సి. మల్లిక్ ప్రశ్నకు సమాధానం చెప్పారు.

చిన్న మొత్తాల పొదుపు పథకం

చిన్న మొత్తాల పొదుపు పథకం కింద 1958జనవరి నుంచి జూన్ వరకూ సుమారు 47.98 కోట్ల రూపాయలు వసూలైనాయనీ, కిందటేడు యిదే కాలంలో 24.98 కోట్ల రూపాయలు వసూలైనవనీ, రిజిస్టరు కాబడిన సంఘాలు, సంస్థలు,చిన్న మొత్తాలపొదుపు పత్రాల విక్రయపు ఏజెంట్లుగా వుండవచ్చునని, పోస్టాఫీసుల రిజర్వుబ్యాంకు మినహాగా యితర సంస్థలకు పత్రాలను నిలవచేసి, విక్రయించే అధికారం యివ్వే విషయం ఆలోచనలో వున్నదనీ నేడు లోకసభలో కేంద్ర ఉపమంత్రి శ్రీమతి శారదేశ్వరినిస్సా వెల్లడించారు.

డివిడెండ్లు, బోనసు వాటాలపై పన్ను

"1956–57వ సంవత్సరానికి అదనపు డివిడెండ్లపై అదనపు సూపర్ టాక్సు కింద కంపెనీలు యివ్వదేలిన మొత్తం 3 67 కోట్ల రూపాయలు. 1957–58వ సంవత్సరానికి యీ పద్దు కింద యివ్వదేలిన మొత్తం 4 11కోట్ల రూపాయలు. బోనసు వాటాలపై యివ్వదేలిన పన్ను మొత్తం 1956-57 లో 26 5లక్షల రూపాయలు.1957-58 లో 164.4 లక్షల రూపాయలు." అని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ లోకసభలో శ్రీ యుతులు మొరార్కా, నాథ్వాని ల ప్రశ్నకు యిచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో పేర్కొన్నారు.

పై రెండు రకాల పన్నులు చెల్లించనవసరం లేని కంపెనీలు ఆర్థిక శాసనంలో స్పష్టంగా పేర్కొనబడినవనీ యితర కంపెనీలకు యిట్టి మినహాయింపు మంజూరు కాలేదనీ కూడా శ్రీ మొరార్జీ దేశాయ్ స్పష్టం చేశారు.

ఐ. ఎ. యస్. స్పెషల్ రిక్రూట్ మెంటు

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద యిక జరుగనున్న కాలంలో ప్రత్యేక ఐ. ఎ. యస్. ఉద్యోగుల రిక్రూటుమెంటు వుండబోదని, తృతీయ పంచవర్ష ప్రణాళికా స్వరూపం శేషిన మీదట అప్పటి అదనపు అవసరాలు పరిశీలించగలమనీ కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ బి.యస్. దాతార్ నేడు లోకసభలో శ్రీహరిష్ చంద్రమాథూర్ అడిగిన ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో వెల్లడించారు.

1959-63 నాటికి 45 మంది ఐ. సి. యస్. ఉద్యోగులు, 129మంది ఐ. పి. యస్. ఉద్యోగులు రిటైరు కాగలరనీ శ్రీ దాతార్ చెప్పారు.

ఐదుగురు ఐ.పి.యస్. ఉద్యోగులు ఐ.ఎ.యస్. స్పెషల్ రిక్రూటు మెంటుకు 1956లో జరిగిన పరీక్ష ప్రాతిపదికపై ఇండియన్ అడ్మినిస్ట్రేటివు సర్వీసుకు ఎన్నిక చేయబడ్డారనికూడా శ్రీ రాజేంద్రసింగ్ ప్రశ్నకు శ్రీ దాతార్ సమాధానం చెప్పారు.

హైకోర్టు న్యాయమూర్తుల పదవులలో ఖాళీలు

ఐదుగురు శాశ్వత న్యాయమూర్తులు, ఏడుగురు అదనపు న్యాయమూర్తులు హైకోర్టులకు కావలసి వున్నారనీ, కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ గోవింద వల్లభపంత్ లోకసభలో శ్రీ ఇక్బాల్ సింగ్ ప్రశ్నకు చెప్పిన సమాధానంలో పేర్కొన్నారు.

శాశ్వత న్యాయమూర్తుల పదవులు బొంబాయి హైకోర్టులో ఒకటి, మధ్య ప్రదేశ్‌లో మూడు, రాజస్థాన్‌లో ఒకటి ఖాళీగా వున్నాయనీ, అలహాబాదులో ఒకటి, కేరళ, మధ్యప్రదేశ్, బీహారులలో రెండేసి అదనపు న్యాయమూర్తుల పదవులు ఖాళీగా వున్నాయని శ్రీ పంత్ వెల్లడించారు.

రైల్వే ప్రమాదాలపై అగ్రస్థాయిలో చర్చలు

రైల్వేమంత్రి ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

రైల్వేబోర్డు అధ్యక్షుడు శ్రీ పి.సి. ముఖర్జీ అధ్యక్షతను రైల్వే జనరలు మేనేజర్లు రైల్వేబోర్డుతో నూఢిల్లీలో ఈ వేళ సమావేశమైనారు. రైలు ప్రమాదాలను నివారించడానికి తీసుకొంటున్నచర్యల విషయమై ఈసమావేశంలో సవివరంగా చర్చించారు.

సమావేశాన్ని ప్రారంభిస్తూ రైల్వే మంత్రి శ్రీ జగ్జీవన్రాం రైలు ప్రమాదాలు జరుగుతున్నందుకు, తీవ్రమైన ఆందోళనను వ్యక్తంచేశారు. తీవ్రమైన రైలు ప్రమాదం సంభవించిన ప్రతి సందర్భంలోను రైల్వే అధికారులు దోషులైన ఉద్యోగులను కఠినంగా శిక్షించాలని అన్నారు.

అడపాదడపా తనిఖీలు జరపడం అవసరమనీ, సిబ్బందీ, పర్యవేక్షణాధికారులు క్రమశిక్షణతోను బాధ్యతాయుతంగాను ప్రవర్తించాలనీ, అంటూ ఆయన యింకా యిలా అన్నారు:– "ఉన్నతోద్యోగులుగాని, సిబ్బందిగాని ఎవరైనా సరే తమవిధులు సక్రమంగా నిర్వర్తించకపోతే అధికారులు తీవ్రచర్య తీసుకొని తీరుతారనీ గమనించవలసిందిగా హెచ్చరిక చేస్తున్నాను."

రైల్వేశాఖ ఉపమంత్రులు శ్రీ పానవాక్‌ఖాన్, శ్రీ ఎస్.వి రామస్వామి కూడా సమావేశంలో ప్రసంగించారు.

ప్రమాదాల నివారణ నిమిత్తం నెలకొల్పబడిన ప్రత్యేక భద్రతా సంస్థల సంగతి ప్రస్తావించి, ఇవి ఎంత వరకు పురోగమించిందీ తెలుపవలసిందిగా వారు జనరలు మేనేజర్లను కోరారు.

పోలీసు అధికారుల హోదాలలో మార్పు

ఇండియాలో ఇతర ప్రాంతాలకువలె ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 28

భారతదేశంలోని వివిధ పోలీసు హోదాలతో ఏకీకరణను సాధించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లోని పోలీసు అధికారుల హోదాలు నేటినుండి మార్చబడినవి.

జిల్లాపోలీసు అధికారిని యికనుండి డి.ఎస్.పి, అని గాక పోలీసు సూపరింటెండెంటు (ఎస్.పి.) అంటారు.

సబ్ డివిజన్‌కు ఇన్‌ఛార్జిగా ఉన్న ఐ. పి. సి. కి చెందిన పోలీసు అధికారిని అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు (ఎ ఎస్.పి.) అంటారు.

సబ్ డివిజన్‌కు ఇన్‌ఛార్జిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ పోలీసు సర్వీసుకు చెందిన అధికారిని డిప్యూటీపోలీసు సూపరింటెండెంటు (డి.ఎస్.పి) అంటారు. ఇంతవరకూ డి. వై. ఎస్. పి. అనే వారు.

సబిన్‌స్పెక్టర్ల హోదా అలాగే ఉరిచబడింది.

సార్జంటు మేజర్ లేక రిజర్వు (సాయుధ) పోలీసు ఇనస్పెక్టర్‌ను రిజర్వు ఇన్‌స్పెక్టరు అంటారు.

.....

కొత్త ఎయిర్‌మేల్ పోస్టు కార్డులు, కవర్లు

కొత్తఢిల్లీ, ఆగస్టు 28

ఈనెల 29 నుండి 40 నయాపైసల ఖరీదుగల ఎయిర్ మేల్ పోస్టుకార్డులు 90 నయాపైసల విలువగల నీలిరంగు ఎయిర్ మెయిల్ కవర్లు ప్రవేశ పెట్టబడుతవి ప్రస్తుతంగల నాల్గు అణాల ఎయిర్ మేల్ పోస్టుకార్డులు 12 అణాల ఫారిన్ ఎయిర్ మేల్ నీలిరంగు కవర్లకు పై విలువకు సరిపోను స్టాంపుల అతికించి వాడుకొనవచ్చును.

—....

స్వామిరామచంద్రవీర్

హైదరాబాద్, ఆగస్టు 28

ఆంధ్రప్రదేశ్‌లో గోవధ నిషేధానికై స్వామి రామచంద్రవీర్ నిరశన దీక్ష బూని నేటికి ఆరు రోజులు.

రుతులు హైకోర్టులకు కావలసి వున్నారనీ, కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ గోవింద వల్లభపంత్ లోకసభలో శ్రీ ఇక్బాల్ సింగ్ ప్రశ్నకు చెప్పిన సమాధానంలో పేర్కొన్నారు.

శాశ్వత న్యాయమూర్తుల పదవులు బొంబాయి హైకోర్టులో ఒకటి, మధ్య ప్రదేశ్‌లో మూడు, రాజస్థాన్‌లో ఒకటి ఖాళీగా వున్నాయనీ, అలహాబాదులో ఒకటి, కేరళ, మధ్యప్రదేశ్, బీహారులలో రెండేసి అదనపు న్యాయమూర్తుల పదవులు ఖాళీగా వున్నాయని శ్రీ పంత్ వెల్లడించారు.

ఉభయ నగరాలలో సంపూర్ణ హర్తాళ్

ఆక్ట్రాయిపన్ను కొత్త రేట్లను అమలుపరచనందుకు నిరసనగా కొట్లన్నీ బంద్

హైదరాబాద్ చరిత్రలోనే యింతటి హర్తాళ్ జరగలేదు

హైదరాబాద్, ఆగస్టు 28

వ్యాపార వర్గాన్ని అమ్మకంపన్ను శాఖ ఉద్యోగులు వేధించుకుతింటున్నారనే ఆరోపణపైన ఉభయ నగరాల కార్పొరేషన్లు, వ్యాపార ప్రతినిధులమధ్య అంగీకారం కుదిరిన కొత్త ఆక్ట్రాయి పన్ను రేట్లను అమలు జరపనందుకు నిరసనగా హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో నేడు ఒకరోజు పరిపూర్ణ "హర్తాళ్" జరిగింది.

సుమారు 70,000 షాపులు, వ్యాపార సంస్థలు మూసివేయబడినవి. అందు సుమారు 4 లక్షలమంది పనిచేస్తున్నారు. షాపులలో ధాన్యాలు, బట్టలు, బంగారం, యితర వస్తువులు, కాయగూరలు, మాంసం, సారాయి కొట్లు, హోటల్స్ కూడ చేరి ఉన్నవి.

ఆక్ట్రాయి, వృత్తి పన్ను నిరసన కమిటీ ఈ హర్తాళ్‌ను ఏర్పాటు చేసింది, హైద్రాబాద్ చరిత్రలో యింత జయప్రదంగా మరే హర్తాళ్ జరగలేదు. మహాత్మా గాంధీ చనిపోయినప్పుడు కూడ యిట్టి హర్తాళ్ జరిగింది. అయితే అప్పుడు హోటల్స్ మూసిలేవు.

పూర్తిగా హోటల్స్‌పై ఆధారపడినవారు అనేక యిబ్బందులకు లోనయినారు. సిగరెట్, పాన్ షాపులుకూడ ఎక్కడా తెరవబడలేదు.

సినీమాహాల్సు కూడ నిరసన కమిటీతో సహకరించి సానుభూతి సూచకంగా తమ ప్రదర్శనల్ని 20 నిమిషాల ఆలస్యంగా ప్రారంభించినవి.

(ఎ.ఎన్.ఎస్.)

సహకార వ్యవసాయ క్షేత్రాలు

ఆంధ్రప్రదేశ్ సాధించిన పురోగతి

న్యూఢిల్లీ, ఆగస్టు 28

సహకార వ్యవసాయ క్షేత్రాలను ఏర్పరచడంలో వివిధ రాష్ట్రాలు సాధించిన పురోగతిని వివరిస్తూ కేంద్ర ఆహార, వ్యవసాయశాఖా మంత్రి ఈ వాళ లోకసభలో ఒక ప్రకటన చేశారు.

శ్రీ వాజ్‌పాయీ అడిగినప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ యీ ఏడాది దేశంలో మొత్తం 258 సంఘాలు ఏర్పడ్డాయని మంత్రి వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఒక నేర్పు సంఘాన్ని స్థాపించేందుకు రాష్ట్రప్రభుత్వం అనుమతించింది. ఆ సంఘానికి 14,500 రూపాయలు అప్పుగా నూ 10,200 రూపాయలు సబ్సిడీగాను (మొత్తం 24,700 రూపాయలు) సొమ్ము మంజూరు చేశారు. ఆ సంఘానికి మెట్టసేద్యం నిమిత్తం ప్రభుత్వానికి చెందిన 8 వందల ఎకరాల భూమిని కూడా ఇచ్చారు. 1959 మార్చి 19వ తేదీన ఆ సంఘం పని ప్రారంభించింది. శివాయ్ జమాదార్ వర్గాలూ,భూమీపుత్రులేని పేదప్రజలు యీ సంఘంలో చేరవచ్చును. అందులో మొత్తం 60 మంది సభ్యులు చేరడానికి అవకాశం ఉంది.

భారతదేశపు విదేశీ మారక పరిస్థితి

తోడ్పడేందుకు జరిగిన సంప్రదింపుల విజయం

వాషింగ్టన్, ఆగస్ట



ప్లాటో
ఉపయోగించితే
వ్రాయడం ఆనందదాయకంగా
వుండగలదు
ప్లాటో బంగారం పొదిగిన

PLATO
plato
(క్వార్టర్ బంగారం) పెన్ను

అందంగా తయారుచేయబడింది.
సిరా కావలసినంతవరకే వస్తుంది.
సిరా పోసుకోడానికి అనేక విధాలు. 14 కేర్టర్ గోల్డ్ పాళీ.
ధర 13.50 మాత్రమే
మాత్రేవారి ఉత్పత్తి

వర్తక సులువైన ఉత్పత్తులకొరకు
తిరువు కోర్ కిస్ట్రిబ్యూటర్సు గ్రామము :

బెస్ట్ ఫౌంటెన్-పెన్ డిపో
79 నేవుంబర్ జ్యూవెల్, ట్రిప్లికేన్ స్ట్రీట్, బొంబాయి.

Tel



11 వ సంయుక్త వారము

రాజ్‌కపూర్ & మాలాసిన్హా తమ నటనాకౌశలమును చూపించిన అత్యుత్తమ చిత్రము.

రూప్‌కళా పిక్చర్స్

* పర్వరిష్ *

తా॥ నజీర్ హుసేన్, లలితాపావర్, కృష్ణకాంత్, మహమ్మద్ మరియు రాధాకృష్ణ.

సంగీతం :- దత్తారామ్. దర్శకత్వం :- ఎస్. బెనర్జీ.

ప్యాలెస్ హైద్రాబాద్.

నేటినుండి అజంతా సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 3-30, 6-30 మరియు 9-30 గం॥

(Trupix) మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.

రేడియో

హైద్రాబాద్

405.4 మీ (740 కిలోసై)
42.02 మీటర్లు (7140 కిలోసై)

శనివారం, ఆగస్టు 30

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 తె-వా, 7-15 పి. సోమేశ్వరరావు: వీణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 కర్ణాటక సంగీత పాఠము 8-45 సుగమ్ సంగీత్ (ఎ.భ), 9-00 ప్రసార సమాప్తి.

405.4 మీ (740 కిలోసై)
30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 చిత్ర జగత్ (భ), 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-30 చిత్రసీమ (భ), 1-50 తె-వా 2-00 శాస్త్రీయ సంగీత్ (భ), 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీతము (ఎ-భ), 2-30 వాతావరణ సూచన.

405.4 మీ (740 కిలోసై)
30 88 మీ (9720 కిలోసై)

సా॥ 4-00 బాలానందం 4-30 ప్రసార సమాప్తి.

405.4 మీ (740 కిలోసై)
60.14 మీ (4988 కిలోసై)

6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామసీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ 7-30 రెండవ ప్రణాళిక: ఆంధ్రలో పారిశ్రామికాభివృద్ధి సూచనలు ప్రసంగము (విజయవాడనుండి రిలే) 7-40 విరామ సంగీతము (భ), 7-45 వార్తా సమీక్ష (ఉర్దూ) షేక్ మహ్మద్ 8-00 అంగ్లంలో చర్చా గోష్ఠి 8-15 శాస్త్రీయ సంగీతము (భ), 8-30 రేడియో న్యూస్ రీల్ 8-40 వాద్యబృందము (భ), 8-45 కవితే ముఖే సే స్వీయ కవితా పఠనము (హిందీ) రూప్ నారాయణ్ త్రిపాఠి 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండిరిలే) 11-00 వాతావరణ సూచన.

.....

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 టి. కేశవులు: వయొలిన్ 7-45 సంగీతశిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 వనితావాణి 1-30 శాస్త్రీయగాత్ర సంగీతము (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు 3-00 వాతావరణసూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకార్యక్రమం 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 రెండవ ప్రణాళిక: ఆంధ్రలో పారిశ్రామికాభివృద్ధి సూచనలు ప్రసంగము 7-40 విరామ వాద్య సంగీతము 7-50 రేడియో వార్తావాహిని 8-00 అంగ్లంలో చర్చా గోష్ఠి [హైద్రాబాదునుండి రిలే] 8-45 నాటిక (హిందీ) 8-30 రేడియో న్యూస్ రీల్ 8-40 సుగమ్ సంగీత్ (ఎ.భ), 9-00 అం-వా, 9-15 హాస్యవల్లరి 'లక్కగేదె' వీరేశలింగం పంతులు ప్రహసనం 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండిరిలే) 11-00 వాతావరణ సూచన.

నేడు రేడియోలో వినండి

గుబ్బా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నెం. 4941
హైద్రాబాదు, ఆగస్టు 27

120- శేర్లు. పల్లాఒక్కంటికి

దొడ్డుబియ్యం	55-0-0	57-0-0
వెంబర్లు కొ॥	57-0-0	59-0-0
సాంబర్లు కొ॥	66-0-0	69-8-0
మూకలు	35-0-0	42-0-0
వరంగల్ సాం॥	68-0-0	72-0-0
కందులు పెద్దవి	57-0-0	59-0-0
కందులు చిన్నవి	48-0-0	50-0-0
మినుములు	49-0-0	50-0-0
పెసగలు	50-8-0	51-0-0
తెల్లం	42-0-0	50-0-0
పెసళ్లు	56-8-0	58-0-0
తెల్లజొన్నలు	39-8-0	40-8-0
పచ్చజొన్నలు	38-0-0	39-0-0
మిరపకాయలు	140-0-0	180-0-0
వసుపు	55-0-0	56-0-0
వుల్లిగడ్డ కొ॥	15-0-0	20-0-0
చింతపండు కొ॥	46-0-0	57.0-0
నల్లవులువలు	88-0-0	88-8-0
తెల్లనువ్వులు	100-0-0	115-0-0
లోధన్ శక్కర (సం॥18)		106-0-0
పెద్దకందిపప్పు	74-0-0	76-0-0
చిన్నకందిపప్పు	70-0-0	74-0-0
సెనగపప్పు		64-0-0
పెసరపప్పు		85-0-0
మినుపపప్పు	65-0-0	66-0-0
లంకపిండి	64-0-0	65-0-0
ఆముదాలు	64-0-0	65-0-0

12 శేర్ల మణుగు

అల్లం	9-0-0	10-0-0
తెల్లిగడ్డ	10-0-0	12-0-0
పల్కు మూటె	17-2-0	17-4-0
అలుగడ్డలు	4-14-0	5-0-0

అమెరికాలో శిక్షణకు భారత ఇంజనీర్లు

ఇద్దరు ఆంధ్రులు కూడా

న్యూఢిల్లీ, ఆగస్టు 28

అమెరికా సంస్థలలో ఒక సంవత్సరం శిక్షణపొంది రావటానికి భారత దేశంనుంచి వెళ్ళే 60 మంది యువ ఇంజనీర్లలో తొలిజట్టు ఆగస్టు 26న బయలుదేరి వెళ్లుతున్నారు. మిగతావారుగూడా సెప్టెంబరు మధ్యనాటికి చేరుకుంటారు. కొత్తగా పట్టాలుపుచ్చుకున్నవారే వీరిలో హెచ్చుగా ఉన్నారు.

ఈ ఇంజనీర్లు 21, 29 సంవత్సరాల మధ్య వయస్సులోనివారు. వీరు అమెరికాలో శిక్షణ ముగించుకొని తిరిగి వచ్చిన మీదట కనీసం మూడు సంవత్సరాలపాటు భారత దేశంలో ఏదోఒక ఇంజనీయరింగ్ సంస్థలో అధ్యాపకులుగా పనిచేయాలి, అట్లా చేయటానికి అంగీకరిస్తూ వీరు భారత ప్రభుత్వానికి ఒక బాండు వ్రాసిఇచ్చారు.

ఈ కార్యక్రమాన్ని ఇండియాలోని అమెరికా సాంకేతిక సహకారసంస్థ, భారత ప్రభుత్వ, శాస్త్రపరిశోధన, సంస్కృతి వ్యవహారాల మంత్రిత్వం వారుకలిసి ఏర్పాటు చేశారు. భారత దేశంలో ఇంజనీయరీ అధ్యాపకుల కొరత తీర్చటానికి ఇది ఉద్దేశించబడింది.

ఈ కార్యక్రమంలో పాల్గొనే వారిలో దక్షిణ భారతానికి చెందిన వీరున్నారు.

శ్రీ కె-ఆర్-కె దీక్షితులు (చోడవరం), జి వి. నరసింహరాయుడు (వేలేరు, ఆంధ్ర), జి. గంగాధరం (కోయంబత్తూరు), ఆర్-ఎస్ రావు (మద్రాస్) పి. రాధాకృష్ణన్ (ఓట్టపాలెం), ఎం-వి రామమూర్తి (గోల్డెన్ రాక్), ఎస్. కృష్ణమూర్తి (మద్రాసు), ఎన్. డి. శ్రీనాథ్ (బెంగుళూరు), వి. ఐ. జాన్ (కేరళ), ఐ. టి. శ్రీనివాసన్ (కేరళ), పి. అచ్యుతన్ (కేరళ) కలరు.

అంతర కళాశాల యువజనోత్సవం

నేటినుండి 3 రోజుల
కార్యక్రమ వివరాలు

హైద్రాబాదు, ఆగస్టు 28

ఉస్మానియా విశ్వవిద్యాలయ అంతర కళాశాల యువజనోత్సవం ఆగస్టు 29, 30, 31 తేదీలలో నిజాం కళాశాల సాలార్జంగ్ హాలులో సాగుతుంది. కార్యక్రమ వివరాలు.

ఆగస్టు 29 వ తేదీ ఉదయం 10 గంటలకు గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ప్రారంభోత్సవం చేస్తారు. 10-45 కు శాస్త్రీయ సంగీతం, సాయింత్రం 5 గంటలకు గ్రూపు పాటలు, నృత్యాలు.

30 వ తేదీ సాయింత్రం 6 గంటలకు ఇంగ్లీషులో గోష్ఠి, ఏకాంకిక ప్రదర్శనం, శాస్త్రీయ నృత్యాలు.

31 వ తేదీ ఉదయం 11 గంటలకు ఆర్ట్సు మరియు క్రాఫ్ట్సు ప్రదర్శనానికి ఉస్మానియా సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ॥ సయిదీన్ ప్రారంభోత్సవం చేస్తారు. సాయింత్రం 5 గంటలకు ఏకాంకికలు. రాత్రి 8-30 గంటలకు శ్రీమతి పి. జగన్మోహనరెడ్డిచే బహుమతి ప్రదానం జరుగును.

హిందీ ప్రచారక విద్యాలయము

కొత్తవారికి ప్రవేశము

హైద్రాబాద్, ఆగస్టు 28

హిందీ ప్రచారక విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ భాలచంద్ర ఆప్టేగారిట్లు వ్రాయుచున్నారు:-

ఆంధ్రప్రదేశములోని తెలంగాణా ప్రాంతములో యోగ్యతగల హిందీ ఉపాధ్యాయులు ఎందరో కావలసియున్నారు. అటువంటి వారిని తయారుచేయుటకుగాను 19558 సెప్టెంబరు 15 వ తేదీనుండి హిందీ ప్రచారక కెయినింగు డిప్లొమా కోర్సు, ప్రవీణ శిక్షణ యిచ్చుటకు నిర్ణయింపబడినది. శిక్షణ కాలము ఒక సంవత్సరము. స్త్రీలు, పురుషులు విద్యాలయములో ఉండి చదువుకొనవలెను. అందరకును హాస్టలు సదుపాయములు గలవు.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ మద్రాసువారి 'విశారద' పరీక్షలో ఉత్తీర్ణులయినవారు పై తరగతులలో చేరుటకు అర్హులు. హైదరాబాదు హిందీ ప్రచారక సభవారి 'భూషణ' పరీక్షలోగాని అలహాబాదు, హిందీ సాహిత్య సమ్మేళనము వారి 'సాహిత్య రత్న'లోగాని ఉత్తీర్ణులయిన వారు మేము నడపు ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులయిన యెడల వారు కూడ ఈ విద్యాలయములో చేర్చుకొనబడుదురు.

ఈ విద్యాలయములో చేరగోరువారు 1958 సెప్టెంబరు ఆరవ తేదీలో పల దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తు ఫారములకు శ్రీ భాలచంద్ర ఆప్టే, 'శాస్త్రి' ప్రిన్సిపాలు, హిందీ ప్రచారక విద్యాలయము, 18-2-187, చెంచలగూడ, హైదరాబాదు అని వ్రాయవలెను.

శ్రీ మాడపాటి ప్రభృతులకు సన్మానం

ఆంధ్ర విద్యాలయ ఉపాధ్యాయ వర్గం చే

హైద్రాబాద్, ఆగస్టు 28

ఆంధ్రప్రదేశ్ ఎగువసభ వైస్ చైర్మన్ పద్మభూషణ మాడపాటి హనుమంతరావు ఉపాధ్యాయ నియోజక వర్గంనుండి ఎన్నికయిన ఎమ్ ఎల్.సి. లకు ఆంధ్ర విద్యాలయ హైస్కూలులో విద్యాలయ ఉపాధ్యాయసంఘ అధ్వర్యానసన్మానం జరిగినది. ఈ కార్యక్రమాని కివిద్యాలయ హెడ్‌మాస్టర్ సి బి ఎన్. అప్పారావుగారు అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి వి. వెంకట రెడ్డి సన్మాన పత్రాన్ని చదివారు. ఈ విద్యాలయ అభివృద్ధికి స్థాపక సభ్యులలో ఒకరగు శ్రీ మాడపాటి హనుమంతరావుగారు చేసిన సేవను ప్రశంసించారు ప్రభుత్వంనుండి ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు దొరకవలసిన రూపాయకి అర్ధణా విరాళం దొరకడం లేదని ప్రభుత్వ ఉద్యోగుల చేతనాలలో చేయబడిన రు. 6 అడ్‌హాక్ పెంచింపుగూడా ఈ ఉపాధ్యాయులకు లభింప లేదని కావున కొత్తగా ఎన్నికయిన ఈ ఎమ్.ఎల్.సి.లు వీని సాధనకు తగు కృషి చేయాలని కోరారు.

.....

హాంబర్గు రేవులో భారతీయ నౌక జలప్రవేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

పశ్చిమ జర్మనీలో భారత రాయబారి సతీమణి శ్రీమతి త్యాబ్జీ హోవార్డ్స్ పల్కె నౌకాశ్రయంలో ఇండియా స్టీమ్ కంపెనీకి చెందిన "ఇండియన్ సర్వెస్" అన్న నౌకకు జలప్రవేశ మహోత్సవం జరిపారు.

ఈ నెల 22 వ తేదీన జరిగిన యీ ఉత్సవానికి హాంబర్గు నగర ప్రముఖులూ, అక్కడ నివసిస్తున్న భారతీయులూ హాజరయ్యారు. బ్రిటనులోని భారత డెప్యూటీ హైకమీషనరూ అజీమ్ హుస్సేన్, వారి సతీమణికూడా వచ్చారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ యీ నౌక జర్మనీ నుంచి భారతదేశానికి సరుకులు తీసుకుని పోవడానికేగాక, భారతదేశంనుంచి జర్మనీకి సరుకులను తీసుకువస్తుంది కూడా అనీ, అప్పుడే ఉభయదేశాల మధ్య శాశ్వతమైన అనుబంధాలు ఏర్పడగలవనీ భారత రాయబారి శ్రీ త్యాబ్జీ అన్నారు.

శ్రీ త్యాబ్జీ సతీ సమేతంగా యీ నెల 21 వ తేదీన హాంబర్గుకు చేరుకున్నారు. అధికార హోదాలో వారు యీ నగరాన్ని సందర్శించడం ఇదే తొలిసారి.

.....

కౌలుదార్ల రక్షణ

ప్రస్తుత శాసనాన్ని సవరించాలని
పలువురి భావం

హైద్రాబాద్, ఆగస్టు 28

ఆంధ్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ అవతరణకు ముందు ఆమోదింపజేసిన కౌలుదారీ శాసనం ప్రకారం చాలమంది కౌలుదార్లకు రక్షణ కల్గడం లేదని భావించబడుతున్నది. ఆ శాసనంలోని లోపాల్ని సరిచేయడానికి తగు సవరణల్ని ప్రతిపాదించాలని చాల మంది శాసనసభ్యులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఆ కౌలుదారీ శాసనంలోని 10 వ సెక్షన్- ముఖ్యంగా 10-2 కౌలుదారుకు పూర్తి రక్షణ కల్పించేదిగా ఉండగా 11 వ సెక్షన్ భూస్వామికి రక్షణ కల్పించేదిగా ఉన్నదని కొందరిచే భావించ బడుతున్నది.

ఒక కౌలుదారును బేదఖలీ చేయాలని భూస్వామి నిర్ణయించుకొన్నపుడు ఆ భూమిని అమ్మివేయడం కూడ తరచు జరుగుతుంటుంది. చాల మంది ధనిక భూస్వాములే యిలా చేస్తుండటం వలన ఆ అమ్మకం అవసరం కొద్దీ చేసినది కాదని స్పష్టపడుతున్నది. అలాంటి సందర్భంలో కౌలుదారు కష్టించి పని చేసి చాల డబ్బు ఖర్చుపెట్టి పంటవేసినా అది చాల వరకు పెరిగిన తరువాతకూడ భూమి యాజమాన్యం మారిన ఫలితంగా ఆ పంట కౌలుదారుకు దక్కకుండా పోతున్నది. అతనిని రక్షించడానికి కౌలుదార్ల రక్షణకు ఉద్దేశించబడిన ఈ శాసనం తోడ్పడటం లేదు. కోర్టులకు వెళ్ళినా యిట్టి కౌలుదార్లు మరింత వ్యయ ప్రయాసలకు లోనుకావడం జరుగుతున్నదేగాని తగు ప్రయోజనం కల్గడం లేదు. (మా.వి.)

—...

మొగల్‌పూరాలోని కాస్మాపాలిటన్ హాస్టల్

హైద్రాబాద్, ఆగస్టు 28

మొగల్‌పూరాలోని కాస్మాపాలిటన్ హాస్టల్ బోర్డర్లు దాదాపు 22 మంది ఈ హాస్టల్‌లో ఆహారం సరిగా ఇవ్వబడుట లేదని వార్డెన్ ప్రత్యేక సరిగా లేదని స్పెషల్ సోషల్ సర్వీస్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేశారు.

ప్లానింగ్ కమీషన్‌తో రాష్ట్రమంత్రుల చర్చలు

వచ్చే నెలలో ఢిల్లీలో జరిగే
సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 28

రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక, ప్లానింగ్ మంత్రులు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద గత రెండేండ్లలో జరిగిన కృషిని గురించి ప్రత్యేకంగా వచ్చే నెలలో ప్లానింగ్ కమీషన్‌తో యిక్కడ చర్చలు జరుపుతారు.

ప్రణాళికను పునఃపరిశీలించే విషయమై కేంద్ర మంత్రులతో ప్లానింగ్ కమీషన్ చర్చలు ముగిసినవి. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర మంత్రులతో జరిగిన చర్చల దృష్ట్యా ప్రణాళికను పునఃపరిశీలించడానికి నవంబరులో జాతీయాభివృద్ధి కౌన్సిల్ సమావేశం జరుగుతుంది.

—

ఉత్తర మండల విశ్వ విద్యాలయ ఫుట్‌బాల్ టోర్నమెంట్

శ్రీనగర్, ఆగస్టు 28

ఉత్తర మండల పదమూడు విశ్వ విద్యాలయాలలో తొమ్మిది ఇక్కడ సెప్టెంబరు 22నుండి జరుగబోవు ఉత్తర మండల విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పోటీలలో పాల్గొనవున్నాయి. ఈ విశ్వవిద్యాలయాలు ఆగ్రా, అలహాబాదు, అలీగర్, ఢిల్లీ, జబల్‌పూర్, జమ్మూ-కాశ్మీరు, లక్నో, పంజాబ్ మరియు విక్రమ్.

ఈ ఫుట్‌బాల్ టోర్నమెంటు సెప్టెంబరు 25 వరకు జరుగగలదు.

.....

శ్రీ విద్యావ్యాప్తి

ఆంధ్రప్రదేశ్‌కు అయిదున్నర
లక్షలకుపైగా సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాథమిక, సెకండరీ స్థాయిలలో స్త్రీవిద్యా వ్యాప్తికి ఆంధ్ర ప్రదేశ్‌కు 5,68,750 రూపాయలు కేటాయించారు.

రాజ్యసభలో శ్రీ దేవకీ నందన్ నారాయణ్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర విద్యామంత్రి డా॥ శ్రీ మాలి పై విషయం తెలియజేశారు.

బీహారుకు 8 లక్షలు, ఉత్తరప్రదేశ్‌కు 13 లక్షలు మంజూరుఅయినవి.

...—

ఏ పరీక్షలకూ హాజరు
కాకుండా శాశ్వతంగా స్త్రీ
డిబార్

హైద్రాబాదు, ఆగస్టు 28

1954 లో 8 వ తరగతి పబ్లిక్ పరీక్షకు నెల్లూరు జిల్లాపాదిలి కేంద్రంలో కూర్చున్న ఆ శాలూకా కాటగుంట వాస్తవ్యురాలు శ్రీమతి దిట్టకవి తిరుమలమ్మను ప్రభుత్వ పరీక్షలు నేటి లోను పాల్గొనకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల కమీషనర్ శాశ్వతంగా డిబార్ చేశారు.

7 వ సంయుక్త వారము

ప్రేమికులైన ప్రతివారు ఈ చిత్రమును తప్పక చూడండి.

ఒ. పి. నయ్యర్ శ్రావ్యమయిన సంగీతముతో

మిత్ర ప్రొడక్షన్స్ "ఫాగున్"

తా॥ మధుబాల, భారత్‌భూషణ్, జీవన్, నిషీ, ధుమల్. కాము.

దర్శకత్వం: బి. మిత్రా.

అశోక్ - హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

(Trupix) విజయా రిలీజ్

నేడే సా॥ 3-0 గం॥

కమల్ - హైద్రాబాద్.

బసంత్ పిక్చర్స్

శ్రీ రామభక్త హనుమాన్

స్క్రీన్‌ప్లే & సంభాషణలు:- శ్రీ శ్రీ.

నేడు 3 ఆటలు : 2-30, 6-00, 9-30 గం॥

అమర్ టాకీస్- చిలకలగూడ.

[Cima] పూర్ణా విడుదల.

18 వ సంయుక్త వారము

నేడే చూడండి!!

ఆలయమా రాజనందిని

N.T.రామారావు...అంజలి...రేలంగి రమ్మన్న

డైరెక్షన్: వేదాంతం రాఘవయ్య S.N.H.P.రిలీజ్.

నేటినుండి: రాహత్ మహల్ ముషీరాబాద్.

సెలెక్ట్ బొల్లారం.

నేడు 3 ఆటలు: 2-15, 6-00, 9-30 గం॥

జి. ఆర్. టాకీస్ - హనుమకొండ. రంజిత్ టాకీస్ - రాయ్‌చూర్.

విజయవంతమైన 7 వ సంయుక్తవారము

ప్రభా పిక్చర్స్

ఆడపెత్తనం

తా॥ అంజలీదేవి, ఎ. నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన, గుమ్మడి, కన్నాంబ, సూర్యకళ.

దీపక్ - హైద్రాబాద్.

మరియు రామా టాకీస్ - వరంగల్.

అశోక్ - నిజామాబాద్.

శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.

(CIMA)

నేటి రాత్రి 4 వ సంయుక్త వారము నేటి రాత్రి

కుటుంబములకుసాటిలేని ఉత్తమకావ్యవస్తువు ప్రతివారు తప్పక చూడవలసిన చిత్రము.

శ్రీ ప్రొడక్షన్స్

మంచి మనసుకు మంచి రోజులు

[తెలుగు]

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, రాజసులోచన, గిరిజ, వేణు.

సాగర్ హైద్రాబాదు.

రాజేశ్వర్ సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు:- 2-30, 6-00, 9-30 గం॥

మరియు: మార్కండేయ వరంగల్. రమేష్ నిజామాబాద్.

(CIMA) రాజశ్రీ పిక్చర్స్.

లోకల్ బోర్డు, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు

పేకమిటీ వీ వేతనాలగూర్చి కూడ విచారించాలని

అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 28

ఉపాధ్యాయ నియోజకవర్గంనుండి రాష్ట్ర శాసనసభకు ఎన్నికయిన ఎం. ఎల్.సి.లు పేకమిటీకి సమర్పించిన మెమొరాండంలో లోకల్ బోర్డులు మరియు ఎయిడెడ్ స్కూళ్ల ఉపాధ్యాయుల వేతనపరిస్థితులగూడా తకమిటీ విచారించాలనీ జీవనాన్ని కొనసాగించుటకు సరసమైన వేతనం ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలలో వ్యత్యాసం ఉండగూడదని వివరింపబడినది.

వేతనాల హెచ్చింపువల్ల అయ్యే అదనపుఖర్చును పూడ్చడానికై రాష్ట్ర ప్రభుత్వవిందులు మంత్రుల పర్యటనలపై వ్యయాన్ని తగ్గించాలని పాఠ్యపుస్తకాల అతీయీకరణను విస్తరించాలని రోడ్ ట్రాన్స్‌పోర్టునుగూడా రాష్ట్ర మంతటికీ విస్తరించాలని కేంద్రంనుండి ఎక్కువగ్రాంట్లు పొందాలనిఈ మెమొరాండంలో సూచింపబడినది.

INDIA OPTICAL CO.

HIGH CLASS OPTICIANS

చలవ అద్దములు

చత్వారపు కండ్ల జోళ్లు

కొన దలచిన వారు

మాతో సంప్రదించుటకు గాను మా పేరును తమ డైరీలలో చేర్చుకోండి

ఇంగ్లీషు, అమెరికన్ రకముల కూర్చీక్స్, లెన్స్‌లు హైద్రాబాద్‌లో గల మా కంపెనీలో సరసమయిన ధరలకు లభించును.

జిల్లాల ఆర్డర్లకు పోస్టేజి ఉచితము.

ఇండియా ఆప్టికల్ కంపెనీ

7. బ్యాచులర్స్ బిల్డింగ్

మోజంజాహి మార్కెట్,

హైదరాబాద్-(ద)

భారతీయ వైజ్ఞానికుల ప్రతినిధివర్గం నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 28

రష్యాకు ఇటీవల వెళ్ళివచ్చిన భారత వైజ్ఞానికుల ప్రతినిధివర్గం ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించిందనీ దేశంలో విజ్ఞాన గణితశాస్త్ర శోధనా ప్రమాణాలను అభివృద్ధి చేయడానికి అనుసరించవలసిన విధానాలను గురించి ఇందులో కొన్ని ప్రతిపాదనలు ఉన్నాయనీ, వైజ్ఞానిక పరిశోధనా సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ రాజ్యసభలో ఈ వేళ శ్రీ వి. ప్రసాదరావుకు చెప్పారు.

ప్రతినిధివర్గం చేసిన ముఖ్యమైన సిఫార్సులు ఇవి అని ఆయన వివరించారు: విజ్ఞానానికి ఎక్కువ ప్రాముఖ్యం లభించేటట్లు అన్ని స్థాయిలలోను విద్యా వ్యవస్థను సమీక్షించి పునర్వ్యవస్థీకరించాలి. సాంకేతిక వైజ్ఞానిక పరిశోధనా కార్యక్రమాలకు యితోధికంగా సమన్వయ పరచాలి. పరిశోధనా విధానాలను సద్వినియోగ పరుచుకోవాలి కేంద్ర వైజ్ఞానిక, సాంకేతిక సమాచారసంస్థ నొకదానిని నెలకొల్పాలి.

ఈ సిఫార్సులు ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని శ్రీ కబీర్ తెలియచేశారు.

.....

అమెరికాలో భారత రాయబారిగాచాగ్లా?

న్యూఢిల్లీ, ఆగస్టు 28

బొంబాయి ప్రధానన్యాయమూర్తి శ్రీ ఎం సి చాగ్లాను శ్రీ జి. ఎల్. మెహతా స్థానంలో అమెరికాలో భారత రాయబారిగా నియమిస్తారని తెలుస్తున్నది.

ధూల్‌పేట నవయువక సమాజం

హైద్రాబాద్, ఆగస్టు 28

ధూల్‌పేటలోని నవయువక సేవాదళం రేపు సాయింత్రం 5గంటలకు రాఖీపూర్ణిమ ఉత్సవాన్ని జరుపుతున్నది. దిగువ ధూల్‌పేటలోని మోహన్‌దాస్ మఠ్‌లో జరుపబడే ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ భీమసేన సచార్ ప్రధాన అతిథి.

.....

శ్రీ సత్యనారాయణ పూజ

హైద్రాబాద్, ఆగస్టు 28

సత్యనారాయణ సంఘ ఆధ్వర్యంలో 29 వ తేదీ ఉదయం 8-15 నుండి పాయింట్సు 7-0 గంటల వరకు డాక్టర్ ఎమ్. వాసుదేవరావు ప్రధాన సత్యనారాయణ పూజ జరిపించబడగలదు.

రాఖీపూర్ణిమ

శ్రీనూకలసత్యనారాయణశాస్త్రి

మనలోకొందరు ప్రతిసంవత్సరము శ్రావణ పూర్ణిమకు రాఖీలు వేసుకుంటూ ఉంటాం. మరికొందరు రాఖీ కట్టుకుంటారు. దీనికి కారణం ఏమిటో కొంచెం విచారిద్దాం. బ్రహ్మచారులు ఉపనయనం కాగానే శ్రావణ పూర్ణిమ నుండి వేదారంభం చేయాలి. ఆకర్మకు ఉపాకర్మఅనిపేరు. ఆరోజున గురువు, శిష్యులు తురకర్మ చేయించుకొని నదీతీరాన ఈకర్మచేయాలి. కొందరు ఇంటివద్దనో లేక దేవాలయంలోనో చేస్తూఉంటారు. దానికి గణపతి పూజ, పుణ్యాహవాచనంచేసి గురువుశిష్యులు ఇలా సంకల్పిస్తారు. "అధ్యేష్యమాణానాం ఛందసాంసవీర్యత్వాయ స్వాధ్యాయోపాకర్మాఖ్య కర్మ కరిష్యే" అంటే మేము ఆరంభించబోయే వేదాలు వీర్యవత్తరంగాఉండడానికి ఈ 'ఉపాకర్మ'ను చేస్తున్నాం. తరువాత ప్రజాపతి, అగ్ని, సోమ, విశ్వేదేవులు మొదలగు సప్తకాండర్షులను స్థండిలంమీద ఆవాహనంచేసి పూజ, హోమం చేయాలి. ఆహోమం అయింతరువాత యజ్ఞోపవీతం "హుత్వా దత్వా చధారయేత్" అన్నట్లుగా అగ్నిహోత్రంలో ఒకటిహోమం చేసి ఒకటి బ్రాహ్మణునికి దానంచేసి, నిమ్మట తాను ధరించాలి. అనంతరం గురువు వాలుగు వేదములనుండి మొదటి మంత్రాలను శిష్యునకు సంతచెపుతాడు నిమ్మట కాండర్షులకు పునః పూజచేసి విసర్జనంచేసి ఋషులకు నివేదించిన ప్రసాదాన్ని భక్షించాలి. ఈ కర్మలే "శ్రావణికర్మ" అని 'ఉపాకర్మ' అని అంటారు. ఇది వర్ణత్రయానికి చెప్పబడింది.

కొందరు రక్షాబంధనం ధరిస్తారు. దీనికే రాఖీ అని అంటారు, కనుకనే రాఖీపూర్ణిమఅని ఇది ప్రసిద్ధిచెందింది ఈపేరు దీనికి రావడానికి రెండుకారణాలున్నాయి. ఒకటి పౌరాణికం రెండవది చారిత్రికం:

పూర్వం దేవతలకు రాక్షసులకు యుద్ధంజరిగింది. దానిలో ఎవ్వరికీ జయమూ లేదుఓటమీ లేదు. దేవేంద్రుడు విచారిస్తుండగా శచీదేవి వానితో "ఓప్రాణేశ్వరా! నేను మీకు విజయప్రదమైన రక్షాబంధనం కడతాను. దానివల్ల మీకు తప్పక జయంకలుగుతుంది" అని రక్షాసూత్రమునుగాయత్రీ మంత్రంతో అభిమంత్రించి పతిదేవుని చేతికి తానే స్వయంగా కట్టింది. దాని మహిమ వర్ణనాతీతం. యుద్ధరంగంలో ఇంద్రునికి తెలియకుండానే రక్షాసూత్రమువందుగల 24 మాత్రములకు అధిష్ఠాన దేవతలు ఇరువది నలుపురు శతలును మూర్తీభవించి యుద్ధమునందు గుప్తంగా సహాయంచేశారు. ఇంద్రునకే విజయం కలిగింది. అప్పటి నుంచి బ్రాహ్మణాదివర్ణములు రక్షాబంధనము ధరింప నారంభించారు. గాయత్రి వేదమాత. కనుక వేదారంభకాలమందే దానిని ధరించడం ఆచారమయింది. సత్య, శపథ, దానాదులకు గూడా కంకణం ధరిస్తారు.

ఇంకా చారిత్రకప్రమాణం హుమాయూను చక్రవర్తికి మహారాణా సంగ్రామసింగుని భార్య కర్మావతి రక్షాబంధనమును పంపి వానిని తనసోదరునిగా భావించి వాని సహాయమును పొందగలిగింది. ఆనాటినుండి ఉత్తర హిందూస్థానం నందును, ముస్లిం రాజ్యమగు నిజాం ప్రాంతమందు దీనికి అధికప్రచారం జరుగుతూ వచ్చితుదకు అందరూ ధరించే ఆచారంగా తయారైంది, ఆంధ్ర ప్రాంతంలో ఇది తక్కువ. లేదనియే చెప్పవచ్చు ఎట్లయినా ఇది విజయప్రదమనాన్ని శత్రు సంహారకమనిన్నీ విశ్వసింపతగియున్నది. ఇంతే కాక హిందూముస్లిములకేగాని హిందువులలో హిందువులకేగాని స్నేహసంబంధాన్ని వృద్ధిపరచే పవిత్రాచార మనుటలో సందేహంలేదు.

పైన చెప్పిన కర్మకలాపంలోమనం ఉపవీతధారణం మాత్రం చేస్తున్నాం. ఆమాత్రమేనా శేషించి ఆచారంగా ఉన్నందుకు సంతోషిద్దాం. ఇది కలిమహారాజుగారి మహిమగాని మన అశ్రద్ధకాదు.

పైవిధంగా వేదాలను ఆరంభించి పుష్యశుద్ధ పూర్ణిమ వరకు గురువువద్ద వేదం సంతగా చెప్పుకోవాలి. మళ్ళీ పుష్యశుద్ధ పూర్ణిమకు కూడా ఇంతకర్మాచేయాలన్న మాట. దానికి 'ఉత్సర్జనం' అనిపేరు. అదిచేసిందిమొదలు ఆగామి శ్రావణం వరకు ఏడుమాసాలు గతంలో చెప్పుకొన్న వేదాన్ని కంఠపాఠం చేయాలి. ఇదే విధంగా 5 మాసాలు వేదంచెప్పుకొనుచూ 7 మాసాలు వల్లిస్తూదాన్ని పూర్తిగా అభ్యసించాలి.

వేదాభ్యాసానికిఉపవీతం అవసరం. అదిలేనివారు వేదం అభ్యసింపరాదు ప్రతి ఉపవీతంలోను ఇరవై ఆరు సూత్రములుంటాయి. 3×9 = 27. దారములు. వీనిలో 24 పాదలు గాయత్రీ అక్షరసమ్మితాలు "చతుర్వింశత్యక్షరా గాయత్రీ" అని శ్రుతి. 3 వ్యాహృతులు (భూః, భువః, సువః,) కలిసి మొత్తం 27 సూత్రములు గాయత్రీ సమ్మితములు. ఒక ముడిలో మూడు సూత్రములుంటాయి. త్రిపదా గాయత్రీ, కనుక గాయత్రీయొక్క మూడు పాదాలతో అని సమానం. బ్రహ్మచారి ఒక గ్రంథిని ధరించాలి గృహస్థు 2 ధరించాలి. అధికంగా ధరిస్తే ఆయుర్వృద్ధి అని ఉండడంచేత 4-లేక 5 ధరించే ఆచారం ఉంది. దీని మహిమ దీని అవశ్యకత వేదంలో ఎంతేనా వర్ణింపబడింది. కాని ప్రస్తుతం ఇంతచాలు

వేద విద్యతోపాటు వైదిక కర్మలు కూడాసన్నగిల్లుతున్నాయి. అదికూడ కాలమహిమే ఇప్పుడిప్పుడే ప్రజలు ప్రభుత్వము సంస్కృతానికి, ఆర్షవిద్యలకు ప్రోత్సాహమిస్తున్నారు గనుక మరల వానితో నివి కూడా విస్తరించే అవకాశంఉందని ఆశిద్దాం. "ధర్మమేవ జయతే నానృతం".

భర్త హత్యా నేరం

ముద్దాయికి, ఆమె ప్రియుడికి యావజ్జీవ శిక్ష విధింపు

ఒంగోలు, ఆగస్టు 28

గుంటూరు ప్రధాన సెషన్స్ జడ్జి షెరిఫుద్దీన్ మహ్మద్ ఒంగోలు తాలూకా మంగమూరు కూనీకేసులో తీర్పునిస్తూ కామేపల్లి వెంకటరత్నం (27), నల్లూరి పిచ్చయ్య [30] లకు కామేపల్లి రామయ్య [35] ను హత్య చేసిన నేరంపై యావజ్జీవ శిక్షను విధించారు. ఈ కూనీ 8-3-1958 తేదీ రాత్రి జరిగింది

మొదటి ముద్దాయి వెంకటరత్నం కూనీ చేయబడిన కామేపల్లి రామయ్య భార్య రెండో ముద్దాయి ఆమె ప్రేమికుడు. వీరంతా యిక్కడికి మూడు మైళ్ళ దూరంలోని మంగమూరు గ్రామానికి చెందినవారు.

మొదటి ముద్దాయి ఆమె తలిదండ్రులకు ఏకైక కుమార్తె. చెప్పుకోదగ్గ ఆస్తి ఉంది. ఆమె తండ్రి చనిపోవడం వలన తల్లియే పెంచింది. 14 సంవత్సరాల క్రితం ఆమె బంధువుల సమ్మతం లేకుండా దొడ్డవారపాడు గ్రామస్థుడొకరిని పెండ్లి చేసుకొన్నది. ఈ సంగతి తెలుసుకొని తలిదండ్రులు 'కాలి'ని తొలగించి ఆమెను తిరిగి మంగమూరు తీసుకొనివచ్చి మేనత్త కొడుకు రామయ్య (కూనీ చేయబడిన వ్యక్తి)కుయిచ్చి పెండ్లిచేశారు. కాని ఆమెకు ఈ పెండ్లి యిష్టం లేకపోవడం వలన వారిదాంపత్య జీవితం సుఖంగా సాగలేదు. ఆమెకు 9 సంవత్సరాల కుమారుడున్నాడు.

ఆమె భర్తను విడిచి గత నాలుగేండ్లుగా పుట్టింటిలో ఉంటున్నది. గత ఐదేండ్లుగా రెండో ముద్దాయితో అక్రమ సంబంధం ఏర్పడింది.

ఆమె రామయ్యతో ఉండటంలేదని అతని బంధువులాతనికి మరోపెళ్లిచేయడానికి నిర్ణయించారు. వధువునుకూడ నిర్ణయించి 8-8-58 న వివాహానికి ముహూర్తం పెట్టారు.

రామయ్యకుగల 18 ఎకరాల భూమి కూడ తన కుమారునికే వచ్చేటట్లు చేయాలని ఆమె అతనిని హత్య చేయడానికి ప్రయత్నంచేస్తూవచ్చింది

అంతకు ముందొక హత్యా ప్రయత్నం విఫలమయింది. ఆ సందర్భంలో ఒక కూలికి రు. 100 యిచ్చి అతనిని చంపుమన్నారు. ఆకూలిడబ్బు నుతిరిగి యిచ్చివేసిఆకుట్రనుఊరంతాచెప్పాడు

ప్రాసిక్యూషన్ సాక్షి-5 హత్య చేయబడిన రామయ్య పొలంలో కూలిగా ఉండేవాడు. అతడు రామయ్య యింటి ప్రక్కనుండే గంగమ్మతో అక్రమ సంబంధాన్ని కలిగిఉన్నాడు. ఆ గంగమ్మ తొలి ముద్దాయి వెంకటరత్నంకు అప్త స్నేహితురాలు. కూనీ జరగడానికి 10 రోజులముందు మొదటి, రెండవ ముద్దాయిలు, గంగమ్మ రామయ్య ఆహారంలో విషం కలపవలసిందని 5 వ సాక్షిని కోరారు. అతడలా చేయ నిరాకరించగా అతనిని చంపుతామని బెదిరించడం కూడ జరిగింది. దానితో అతడు పని మానుకొని స్వగ్రామం వెళ్ళిపోయాడు. కాని మళ్ళీ కూనీ జరిగిన రాత్రికే గంగమ్మ యింటికి వచ్చాడు. ఆ రాత్రి 10 గంటలకు రామయ్య భోజనంచేసి పశువులశాలకు పోతుండగా హత్య జరిగినది. ఆ మరునాడే అతని మృతదేహం పొలంలో కనిపించినది. హత్య జరిగిన రాత్రి మొదటి ముద్దాయి మగవేషంలో వెళ్ళడం 5 వ సాక్షి చూశాడు. రామయ్యను ఒంటరిగా వెళ్ళవద్దని హెచ్చరించాడు కూడ కాని రామయ్య వినలేదు. 5-2-58 న మొదటి ముద్దాయిని అరెస్టు చేశారు. ఆమె యింటిలో రక్తపు మరకలుగల చెప్పులు, ప్యాంటులు దొరికినవి. ఆమె ప్రియుని యింటిలో రక్తపు మరకలున్న ధోతీ దొరికింది. ఆమె కత్తితో భర్తను కొట్టినదనీ, ఆమె ఆమె ప్రియుడూ అతనిని కొడుతుండగా అతడు ప్రియుని ప్రేళ్ళను కొరికాడనీ వారే చివరకు చెప్పివేశారు.

...—

ఇండియా క్రికెట్ కంట్రోలు బోర్డు

కలకత్తా, ఆగస్టు 28

ఇండియా క్రికెట్ కంట్రోలుబోర్డు వార్షిక సమావేశం సెప్టెంబర్ 2, వ తేదీన హైద్రాబాద్‌లో జరుగుతుంది

మాస్కోలో 'నలదమయంతి' నృత్య నాటకం

విదర్భ రాజ ప్రాసాదంలోని లీలోద్యానవాటిక- అతిహిమాంబుప్రముఖ నిఖిల పరిమళ వస్తువిస్తారమై పచ్చందనాలు పరుచుకొని, సౌరభాలు విరజిమ్ముతూ దేవలోకాలను మరపిస్తున్న లావణ్యసీమ. ఆరామ శోభ నంతటినీ మరపిస్తున్నది అద్భుత రూపవిలాస విభూషిత దమయంతి. వీణమీద ఆవిడ పలికిస్తున్న రాగాలు, తను నిత్యం కలగంటున్న ఒక దివ్య సుందరమూర్తికి నివాళు లర్పిస్తున్నట్టు మంత్రముగ్ధం చేస్తున్నాయి. పిలుపందుకొని వచ్చినట్టు ఆడబోయిన తీర్థమెదురైనట్టు నిషధ భూపాలుడు నలుడు అక్కడికి వస్తాడు. ఇప్పుడు ఆమె ఆనందానికి అవధిలేదు. మృదులాతి మృదుములే కాదు, తన హృదయాప హారి, హస్తద్వయి, అవి ఉపలములవలెకఠినములు కూడ! ఇదొక మధురానుభూతి! ఇది ఒక మధుకీల!!

"నల దమయంతి" అన్న సంగీత నృత్యనాటకంలోని ప్రథమదృశ్యమిది. మాస్కోలోని బోల్షాయ్ నాటకశాలకు చెందిన నృత్యగాన పాఠశాల వేదిక మీద ప్రదర్శించబడుతున్న ఆనాటకానికి యువ నృత్య సంగీత నాటకకారుడు మిఖయిల్ ఖెర్కుత్ దర్శకత్వం వహించాడు. పందొమ్మిదవ శతాబ్దం పర్వమార్ధంలో ప్రసిద్ధ వ్యవక్తకవి వి. జుకోవ్‌స్కి అనువదించిన 'మహాభారత' కథను ఆధారంగా చేసుకొని ఈ నాటకము తయారుచేయబడింది.

ఈ పాఠశాలకు చెందినవారే యీ నాటకంలో వివిధపాత్రలు ధరించారు. భారతీయ నృత్యాలను ఎంతో శ్రద్ధగా అభ్యసించి లలితమయిన ఆనృత్య భంగిమలను, లయనూ వారు వశం చేసుకొన గలిగారు. మాస్కోనాటక కళానిలయ సంగీత నృత్యవిభాగంలోఉన్న చైనావిద్యార్థిని చియాలో చూ—వూ దమయంతి పాత్ర ధరించింది. అలెగ్జాండర్ లవ్రోవ్ అనేవిద్యార్థి నలుని పాత్రి ధరించాడు.

ప్రేక్షకులు, కళాభిమానులు యీ నాటకాన్ని ఎంతో ప్రశంసించారు. నాటకం యింత విజయవంతం కావడానికి దోహదమైనది మిఖయిల్ ఒపాకిన్ చేసిన సంగీత రచన. బహుకాలముగా ఒపాకిన్ భారతీయ శాస్త్రీయ సంగీతాన్ని అభ్యసిస్తున్నారు. ఆయన హిందీభాషను కూడా అభ్యసించారు. ఇప్పుడాయన తమిళ మళయాళీ భాషలను నేర్చుకుంటున్నారు.

ఈ నాటకాన్ని తయారు చేసిన మిఖైల్ ఖెర్కుత్ ఇలా అన్నారు: "కవిత్వానికీ, కళలకూ ఆట పట్టయిన భారతదేశం పట్ల నాకు మిక్కుటమైన ఆసక్తి వున్నది. ఆ మహత్తర దేశాన్ని, ఆ దేశ సంస్కృతినీ తెలుసుకున్న తర్వాత నాకు భారత మహాకావ్యాలైన రామాయణ మహాభారతాలలో అభిరుచి కలిగింది. "నలదమయంతు"ల ప్రేమగాథను తీసుకుని యీ నాటకాన్ని తయారుచేశారు.

"ప్రేమయొక్క ఆధిక్యతను, మానవ హృదయస్పందననూ, కరుణానిలయమైన యీ ఘట్టాన్ని తీసుకుని చిత్రించదలచుకున్నాను. "నలదమయంతి" కథలోని మూలభావాన్ని యథాతథంగా నేవుంచి, ఇతి వృత్తంలో అక్కడక్కడ కొన్ని మార్పులు మాత్రం చేశాను. పాత్రల సంఖ్య దృశ్యాల సంఖ్య కొంత తగ్గించాను. భారతీయ జీవితం గురించి సోవియటు ప్రేక్షకులకు బాగా అర్థం కావడానికి యీ మార్పులవసరమని నేను భావిస్తున్నాను".

-- పి. షుంస్కీ

ప్రపంచ బ్యాంకు సమావేశం

కొత్తఢిల్లీ, ఆగస్టు 28

కొత్తఢిల్లీలో వచ్చే అక్టోబర్‌లో జరుగబోయే 18 వ ప్రపంచ బ్యాంకు సమావేశంలో పాల్గొనుటకు యుగోస్లావియా నికోలా మిన్‌సెల్ నాయకత్వంలోఒక ప్రతినిధి వర్గాన్ని పంపుతుంది.

.....

కొత్తఢిల్లీ, ఆగస్టు 28

పంజాబ్‌లో, నీలోథెరిలోను బిహారులో రాంచీలోను ఆంధ్ర ప్రదేశ్ హైదరాబాద్ (హిమాయత్‌సాగర్) లోను యు.పి.లో లక్నో (లక్షిబాగ్‌లాబ్)లోను గల నాల్గు డెవలప్‌మెంట్ ఆఫీసర్ల శిక్షణ కేంద్రాలు 1958 అక్టోబర్ నుండి ఓరియెంటేషన్ ట్రైనింగ్ కేంద్రాలుగా మార్చబడుతవి.

.....

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్. నెం. 4890

హైద్రాబాదు, ఆగస్టు 27

బంగారం	107-12-0
అశోక చీపులు	108-4-0
సవరను	71-0-0
వెండి తు. 100 కి.	182-8-0
చిల్లర తు. 1 కి.	1-13-6

ఉషా

కుట్టుయంత్రములు

వాయిదాపద్ధతిన కొనువారలకు

క్రొత్త సులభమైన, ఆకర్షణీయమైన షరతులు ప్రవేశపెట్టబడినవి.

వివరములకు సంప్రదించండి:

నథూలాల్ జీ

గన్ ఫౌండ్రీ, హైద్రాబాద్, ఫోన్: 5118 (A. A.) | రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్, ఫోన్: 6415 | మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్.

నేడు సా॥ 3-30 గం॥ బ్రహ్మాండమైన విడుదల

లా & ఆర్డర్ కొఱకు ప్రేమను త్యాగముచేయబడిన ఉత్తమ కథావస్తువు.

జార్ ప్రొడక్షన్స్ వారి

24 గంటలు

- తారాగణం :-

* షకీల.
* ప్రేమ్‌నాథ్,
* కె. యన్. సింగ్,
* మారుతి,
* షమ్మి,
* నిషీ తదితరులు.

దర్శకత్వం:- ద్వారక కోస్లా. సంగీతం:- బిపిన్‌బాబుల్.

ఒకే పర్యాయము:

లిబర్టి & ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు :- 3-30, 6-30 మరియు 9-30 గం॥

CIMA మెహతా రిలీజ్.

ఆ ఒక్క వ్యక్తిలో రెండు మనస్తత్వాలు!...

కథ: పండిత ముఖరంశర్మ, సంగీతం: ఎస్. దత్తా. పాటలు: సాహిర్

ALL INDIA PUBLICITY SERVICE

తదుపరి మార్పు:

దీపక్ - హైద్రాబాద్. & అజంతా - సికింద్రాబాద్.

ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.

Cima)

6 వ మహత్తర వారము

వేలాది ప్రేక్షకులు చూచినారు; వేలాది ప్రేక్షకులు చూచుటకు కుతూహలపడుచున్నారు.

బాంబే ఫిలిమ్స్ వారి

యహూదీ

తా॥ సోహరాబ్ మోడి, దిలీప్‌కుమార్, మీనాకుమారి. నిగార్, నజీర్ హుసేన్, అన్వర్, కక్కు & కమలాలక్ష్మణ్.

నిర్మాత: సాదిక్ బి. వాచ. దర్శకత్వం: బిమల్ రాయ్.

సంగీతం: శంకర్ జైకిషన్.

జమ్ఖుద్ హైద్రాబాద్. | రాయల్ హైద్రాబాద్. | చిత్రా సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు :- 3-15; 6-15; 9-30 గం॥

(Trupix) (శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల)

Edite Printe and Published by N. Narotham Reddddy M. A for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Press Hyderabad (A. P)